# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 46, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) సోమవారం -05 - మే - 2025

## యుద్ధం వస్తే 4 రోజుల్లో పాకిస్థాన్ వద్ద మందుగుండు ఖాళీ!


2

పాకిస్తాన్ సైన్యంలో తీవ్రంగా తగ్గిన శతఘ్ని ఆయుధ నిల్వలు.

భారత్‌తో యుద్ధం వస్తే కేవలం 4 రోజులు (96 గంటలు) మాత్రమే పోరాడే సామర్థ్యం

ఉక్రెయిన్‌కు మందుగుండు ఎగుమతి చేయడంతో పాక్ కు ఈ దుస్థితి

తగ్గిన నిల్వలతో పాక్ సైనిక వ్యూహాలపై, సంసిద్ధతపై తీవ్ర ప్రభావం

## ప్రధాని మోదీతో సమావేశమైన ఎయిర్ చీఫ్ మార్షల్



ప్రధానితో భారత్ ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ భేటీ

ఢిల్లీలోని ప్రధానమంత్రి నివాసంలో సమావేశం

ఉగ్రదాడి తర్వాత సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం

## తెరుచుకున్న బద్రీనాథ్ ఆలయ ద్వారాలు

2లో



ఉదయం 6 గంటలకు తెరుచుకున్న ఆలయ ద్వారాలు

ఈ సందర్భంగా హెలికాప్టర్ పైనుంచి భక్తులపై పుష్పవర్షం

బద్రినాథుడికి సీఎం పుష్కర్ ధామి ప్రత్యేక పూజలు

## తెలంగాణ అమరుల స్మారకం ఆవిష్కరణకు రెండేళ్లు


2

ఇప్పటికీ సందర్శకులను అనుమతించని పరిస్థితి

మ్యూజియం ఏర్పాటుకు చర్యలు శూన్యం

పెండింగ్ పనులను ప్రభుత్వం పూర్తి చేయాలి

# హైదరాబాద్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్

## మే 8న ప్రారంభించనున్న సీఎం రేవంత్

- హైడ్రా పోలీస్ స్టేషన్.. భూముల సమస్యలకు పరిష్కారం, మే 8న ప్రారంభం
- భూ ఆక్రమణ కేసులు హైడ్రా పోలీస్ స్టేషన్‌కు
- హైడ్రా పోలీసు స్టేషన్ వల్ల ఈ కేసులు తర్వగా పరిష్కారం అయ్యే అవకాశం కూడా ఉంది




హైదరాబాద్‌లో ప్రజాదరణ పొందిన హైడ్రాకు మరిన్ని అధికారాలు లభించాయి. నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత, ప్రభుత్వ స్థలాల పరిరక్షణే లక్ష్యంగా ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు కానుంది. మే 8న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. హైదరాబాద్‌లో తొలి హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభిస్తారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతంలో ప్రభుత్వ భూములు, చెరువులు కబ్జాకు గురైతే ఇకపై ఇక్కడే కేసులు నమోదు చేస్తారు. త్వరలోనే సాధారణ పోలీస్ స్టేషన్ల నుంచి భూకబ్జా కేసులు హైడ్రాకు బదిలీ కానున్నాయి.


వివరాలు 2లో..

## ఆపరేషన్ 'కగార్' ఆగదు... మావోయిస్టులతో మాటల్లేవ్ తేల్చి చెప్పిన బండి సంజయ్

మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

ఆపరేషన్ కగార్‌పై కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గదని స్పష్టీకరణ

తుపాకీ వీడితేనే మావోలతో చర్చలు సాధ్యమంటున్న తేల్చిచెప్పిన కేంద్రం

హైదరాబాద్ : దేశంలో మావోయిస్టుల ఏరివేతకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్' ను నిలిపివేయాలంటూ కొన్ని రాజకీయ పక్షాలు, పౌర సమాజం నుంచి డిమాండ్లు వస్తున్న వేళ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టులతో ఎలాంటి చర్చలు జరిపే ప్రసక్తే లేదని


2

## పరీక్షలు జరపాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని వేడుకునే దుస్థితి వచ్చింది

పరీక్షల ఆలస్యంపై హరీశ్‌రావు ఆవేదన

పరీక్షల జాప్యంతో విద్యార్థులకు అర్హత నష్టం జరుగుతోందని ఆందోళన

ప్రభుత్వ వైఖరి విద్యార్థులకు శాపంగా మారిందని విమర్శ

## గత ప్రభుత్వం దక్షిణ తెలంగాణకు చేసిన అన్యాయం స్పష్టంగా కనిపిస్తోంది


2

## ప్రపంచ యాత్రికుడు అన్వేష్‌పై హైదరాబాద్‌లో కేసు నమోదు

హైదరాబాద్ మెట్రోలో బెట్టింగ్ యాప్స్ ప్రచారం పేరుతో

రూ.300 కోట్లు స్వాహా చేశారని అధికారులపై ఆరోపణలు

డీజీపీ, మెట్రో ఎండీ, ఐఏఎస్‌లపై అవాస్తవ ప్రచారమని పోలీసుల ఆరోపణ

ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వీడియో ఉందని ఫిర్యాదు

సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు సుమోటోగా కేసు నమోదు



## 'ఏపీలో గనుల దోపిడీ.. పెనాల్టీలో ఉన్న మైన్స్ ఓపెన్'

- క్వార్జ్ అక్రమాలపై వేమిరెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్
- వందల మైన్స్ ఉంటే కేవలం 30 మైన్స్ మాత్రమే ఎందుకు ఓపెన్ చేశారు?
- కాకాణి మీద కేసు పెట్టినట్లు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మీద కూడా కేసు నమోదు చెయ్యాలి.


వివరాలు 2లో..

నెల్లూరు: ఏపీలో కూటమి సర్కార్ పాలనలో పెనాల్టీ ఉన్న మైన్స్ తెరిచి మైనింగ్ చేస్తున్నారని ఆరోపించారు మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్. క్వార్జ్ అక్రమాలపై వేమిరెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వందల మైన్స్ ఉంటే కేవలం 30 మైన్స్ మాత్రమే ఎందుకు ఓపెన్ చేశారని ప్రశ్నించారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ..'కొన్ని వ్యక్తిగత కారణాల


2

## రాగల రెండు మూడు గంటల్లో భారీ వర్షాలు... ఏపీలో పలు జిల్లాలకు రెడ్ అలర్ట్

వాతావరణ హెచ్చరిక జారీ చేసిన ఏపీఎస్డీఎంఏ

ప్రకాశం, కృష్ణా, బాపట్ల, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు రెడ్ అలర్ట్


ఈదురుగాలులు, పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం

అల్లూరి, విజయనగరం, అనకాపల్లి, విశాఖ, కాకినాడ, కోనసీమ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

# ఏపీ సర్కార్ మరో కీలక ఒప్పందం..

## సీఎం చంద్రబాబు ఆసక్తికర ట్వీట్

- జీఓఏపీ క్రియేటివ్‌ల్యాండ్ ఆసియాతో చారిత్రాత్మక అవగాహన ఒప్పందం
- 25వేల ఉద్యోగాలను సృష్టించే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్
- ఈ మేరకు 'ఎక్స్' వేదికగా సీఎం చంద్రబాబు ఇంట్రెస్టింగ్ పోస్ట్




అమరావతి : ఏపీలోని కూటమి ప్రభుత్వం భారీ పెట్టుబడులే లక్ష్యంగా దూసుకెళ్తోంది. ఈ క్రమంలో తాజాగా మరో ప్రముఖ సంస్థతో కీలక ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రకటించారు. ఇండియాలోనే మొట్టమొదటి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ అయిన క్రియేటర్ ల్యాండ్‌ను ప్రజల రాజధాని అమరావతిలో ప్రారంభించడానికి జీఓఏపీ క్రియేటివ్‌ల్యాండ్ ఆసియాతో ఏపీ ప్రభుత్వం చారిత్రాత్మక అవగాహన ఒప్పందం చేసుకుందని చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. "భారతదేశపు మొట్టమొదటి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ అయిన క్రియేటర్‌ల్యాండ్‌ను ప్రజల రాజధాని అమరావతిలో ప్రారంభించడానికి జీఓఏపీ క్రియేటివ్‌ల్యాండ్ ఆసియాతో చారిత్రాత్మక అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని ప్రకటించడానికి సంతోషంగా ఉంది. 25వేల ఉద్యోగాలను సృష్టించే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ ఎఫ్‌డీఐని ఆకర్షించడానికి, పెద్ద ఎత్తున అభివృద్ధిని తీసుకురావడానికి, స్థానిక ప్రతిభను క్రియేట్ ఇన్ ఏపీ - క్రియేట్ ఫర ది వరల్డ్‌కు శక్తివంతం చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ ప్రపంచ స్థాయి సృజనాత్మక టౌన్‌షిప్ చలనచిత్రం, గేమింగ్, సంగీతం, వర్చువల్ ప్రొడక్షన్, లీనమయ్యే కథ చెప్పడం, ఏఐ ఆధారిత కంటెంట్‌కు కేంద్రంగా ఉంటుంది. అత్యాధునిక మౌలిక సదుపాయాలు, ప్రపంచ భాగస్వామ్యాలు, మన యువతకు నైపుణ్యం కల్పించడానికి క్రియేటర్‌ల్యాండ్ అకాడమీతో ఏపీ సృజనాత్మక, డిజిటల్ పరిశ్రమలకు ప్రపంచ గమ్యస్థానంగా మారనుంది" అని సీఎం చంద్రబాబు రాసుకొచ్చారు.

## 60 రోజుల్లోనే 339 అభివృద్ధి పనులు పూర్తి... కోటంరెడ్డిని అభినందించిన నారా లోకేశ్


2

నెల్లూరు రూరల్ అభివృద్ధి అద్భుతం... మంత్రి లోకేశ్ ప్రశంసలు

తక్కువ సమయంలో ఇన్ని పనులు పూర్తి చేయడం రికార్డు స్థాయి పనితీరుకు నిదర్శనమని కితాబు

కోటంరెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేశారని అభినందనలు

## మరోసారి మానవత్వాన్ని చాటుకున్న మంత్రి నాదెండ్ల



ఏలూరు జిల్లా భీమడోలు వద్ద రోడ్డు ప్రమాదం

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఇన్నోవా: ఇద్దరికి తీవ్ర గాయాలు

మంత్రి నాదెండ్ల మనోహర్ కాన్వాయ్ ఆపి సహాయ చర్యలు

అంబులెన్స్‌కు ప్రోటోకాల్ వాహనంతో ఎస్కార్ట్ ఏర్పాటు

మెరుగైన వైద్యం కోసం జిల్లా ఎస్పీకి మంత్రి ఆదేశాలు

శుభోదయం
సోమవారం - 05 - మే - 2025

# ప్రధాని మోదీతో ఎయిర్ చీఫ్ మార్షల్ కీలక భేటీ..

## సరిహద్దుల్లో ఉద్రిక్తత కారణంగా ప్రధాని మోదీ.. వరస భేటీలు

ఢిల్లీ: భారత్, పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ.. జాతీయ భద్రతా సలహాదారు, ఎయిర్‌చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌తో తాజాగా సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారనేది ఆసక్తికరంగా మారింది. ఇక, సరిహద్దుల్లో ఉద్రిక్తత కారణంగా ప్రధాని మోదీ.. వరస భేటీలు అవుతున్నారు. ఇప్పటికే త్రివిధ దళాల అధికారులతో భేటీ అయ్యారు. ఇలా ఉండగా.. భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణం కొనసాగుతున్న వేళ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశ సైనిక దళాలకు ఆయుధాలను సరఫరా చేసే మ్యునిషన్స్ ఇండియా లిమిటెడ్‌కు చెందిన రెండు ఆయుధ కర్మాగారాల సిబ్బందికి సెలవులు రద్దు చేశారు. మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా కర్మాగారంతోపాటు మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ జిల్లా ఖమరియాలో ఉన్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ సిబ్బందికి శుక్రవారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. జాతీయ భద్రతతోపాటు ప్రస్తుత కీలక సమయంలోని నిర్వహణ అత్యవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు చంద్రపూర్ జిల్లా కర్మాగారం అధికారులు పేర్కొన్నారు. ఏప్రిల్ ఉత్పత్తి లక్ష్యాలను సాధించలేకపోయామని, ఆ లోటును భర్తీ చేయడానికే దీర్ఘకాల సెలవులను తక్షణం రద్దు చేస్తున్నట్లు ఖమరియా ఫ్యాక్టరీ అధికారులు తెలిపారు.

# యుద్ధం వస్తే 4 రోజుల్లో పాకిస్థాన్ వద్ద మందుగుండు ఖాళీ!

ఢిల్లీ: పాకిస్తాన్ సైన్యం వద్ద శతఘ్ని ఆయుధాల (ఆర్టిలరీ) నిల్వలు అత్యంత ప్రమాదకర స్థాయికి పడిపోయాయని, ఒకవేళ భారత్‌తో పూర్తిస్థాయి యుద్ధం సంభవిస్తే కేవలం నాలుగు రోజుల మాత్రమే పోరాడగలిగే పరిస్థితి నెలకొందని ఏఎన్ఐ వార్తా సంస్థ నివేదించింది. ఈ పరిణామం పాకిస్తాన్ సైనిక సంసిద్ధతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది. పాతబడిన ఆయుధ ఉత్పత్తి కేంద్రాలు, పెరుగుతున్న ప్రపంచ డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి చేయలేకపోవడం, ఇటీవల ఉక్రెయిన్‌కు పెద్ద ఎత్తున ఆయుధాలను ఎగుమతి చేయడం వంటి కారణాల వల్ల పాకిస్తాన్ ఆయుధ కర్మాగారాలు నిల్వలను తిరిగి భర్తీ చేయడంలో విఫలమవుతున్నాయని సమాచారం. ముఖ్యంగా, అధిక తీవ్రతతో కూడిన పోరాటం జరిగితే, ప్రస్తుత నిల్వలు కేవలం 96 గంటలకు మాత్రమే సరిపోతాయని అంచనా వేస్తున్నారు. ఎం109 హోవిట్జర్ ఫీల్డ్ గన్స్ కోసం అవసరమైన 155ఎంఎం శతఘ్ని గుళ్లు, బీఎం-21 రాకెట్ లాంచర్ల కోసం వాడే 122ఎంఎం రాకెట్ల కొరత కారణంగా సైన్యం రక్షణ సామర్థ్యాలు గణనీయంగా బలహీనపడ్డాయని తెలుస్తోంది. ఈ ఆయుధ నిల్వల కొరత, పాకిస్తాన్ సైనిక సంసిద్ధతపై తీవ్ర ప్రభావం చూపుతోందని, ముఖ్యంగా భారత్ నుంచి ఎదురయ్యే దాడులను ప్రతిఘటించే సామర్థ్యాన్ని ఇది దెబ్బతీస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిస్థితిపై పాకిస్తాన్ సైనిక నాయకత్వంలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోందని, 2024 మే 2న జరిగిన ప్రత్యేక కార్ప్స్ కమాండర్ల సమావేశంలో కూడా ఈ విషయంపై చర్చించినట్లు సమాచారం. గతంలో మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఖమర్ జావేద్ బాజ్వా కూడా భారత్‌తో సుదీర్ఘకాలం పోరాడేందుకు పాకిస్తాన్‌కు తగినన్ని ఆయుధ నిల్వలు, ఆర్థిక స్తోమత లేవని వ్యాఖ్యానించడం గమనార్హం. ఇప్పటికే పాకిస్తాన్ అధిక ద్రవ్యోల్బణం, పెరుగుతున్న అప్పులు, తగ్గుతున్న విదేశీ మారక నిల్వలు వంటి తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. ఈ ఆర్థిక సంక్షోభం సైనిక కార్యకలాపాలపై కూడా ప్రభావం చూపుతోంది. సైన్యానికి ఆహార సరఫరా తగ్గించడం, ఇంధన కొరత కారణంగా సైనిక విన్యాసాలను నిలిపివేయడం, వార్ గేమ్స్‌ను రద్దు చేయడం వంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

# మావోయిస్టులతో మాటల్లేవు... మాట్లాడుకోవడాల్లేవ్

కరీంనగర్: మావోయిస్టులతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్. తుపాకీ వీడనంత వరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదు అని స్పష్టం చేశారు. మావోయిస్టులతో మాటల్లేవు... మాట్లాడుకోవడాల్లేవ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్‌లోని కొత్తపల్లిలో హనుమాన్ విగ్రహాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ..'మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదు. తుపాకీ చేతపట్టి అమాయకులను పొట్టనపెట్టుకున్నోళ్లతో చర్చలు ఉండవ్. మావోయిస్టులను నిషేధించిందే కాంగ్రెస్. బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ సహా ఎంతో మంది నాయకులను మందుపాతరలు పెట్టి చంపినోళ్లు నక్సల్స్. అమాయక గిరిజనులను ఇన్ ఫార్మర్ నెపంతో అన్యాయంగా కాల్చి చంపి ఎన్నో కుటుంబాలను మానసిక క్షోభ మిగిల్చినోళ్లు మావోయిస్టులు. తుపాకీ వీడనంత వరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదు కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం. ఇది కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరం. కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ కులగణనకు పొంతనే ఉండదు. కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది. బీసీల జనాభాను తగ్గించి చూపారు. కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదు. ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యాన్ని పక్కదోవ పట్టించేందుకే కాంగ్రెస్ డ్రామాలాడుతోంది. పాస్ పోర్టు లేని విదేశీయులను గుర్తించి పంపిస్తున్నాం. రోహింగ్యాలపై కాంగ్రెస్ వైఖరి ఏమిటో చెప్పాలి. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చినా చర్యలెందుకు తీసుకోవడం లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే. ఆ రెండు పార్టీలకు సిగ్గు లేకుండా మావోయిస్టులతో చర్చలు జరపాలని పోటీలు పడుతున్నాయ్' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# తెరుచుకున్న బద్రీనాథ్ ఆలయ ద్వారాలు

న్యూఢిల్లీ: చార్‌ధామ్ యాత్రలో కీలకమైన బద్రీనాథ్ ఆలయ ద్వారాలను తెరుచుకున్నాయి. ఉదయం సరిగ్గా 6 గంటలకు ఆలయ తలుపులను తెరిచారు. ఈ సందర్భంగా హెలికాప్టర్‌పై నుంచి భక్తులపై పుష్పవర్షం కురిపించారు. బద్రీనాథ్ తలుపులు తెరిచిన వెంటనే గత ఆరు నెలలుగా వెలుగుతున్న అఖండ జ్యోతిని చూసేందుకు దేశ, విదేశాల నుంచి దాదాపు పదివేల మందికిపైగా భక్తులు బద్రీనాథ్ ధామ్ చేరుకున్నారు. ఇక, ఈరోజు ఆలయ ద్వారాలను తెరిచిన సందర్భంగా.. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. దాదాపు 40 క్వింటాళ్ల బంతిపువ్వులతో అందంగా తీర్చిదిద్దారు. ఛార్‌ధామ్ యాత్రలో ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలు శుక్రవారం (మే 2న) ఉదయం 7 గంటలకు తెరుచుకున్న విషయం తెలిసిందే. అంతకుముందు అక్షయ తృతీయ రోజున (ఏప్రిల్ 30న) గంగోత్రి, యమునోత్రి ఆలయ ద్వారాలు తెరుచుకున్నాయి.

బద్రినాథ్‌కి సీఎం పుష్కర్ ధామి ప్రత్యేక పూజలు

ఈ సందర్భంగా బద్రినాథ్ చేరుకున్న ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ ధామి ఆలయ తలుపులు తెరిచిన తర్వాత స్వామివారిని దర్శించుకున్నారు.. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. సీఎం ధామి మీడియాతో మాట్లాడుతూ ... "ఈ రోజు చాలా పవిత్రమైన రోజు. ఇవాళ బద్రినాథ్‌ ద్వారాలు తెరుచుకున్నాయి. ఉత్తరాఖండ్ పవిత్ర భూమికి చేరుకున్న యాత్రికులందరినీ నేను స్వాగతిస్తున్నాను. యాత్రికులందరి ప్రయాణం సజావుగా పూర్తి కావాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను. అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రధాని మోదీ నాయకత్వంలో బద్రినాథ్‌లో ఆలయ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. నిన్న జోషిమఠ్ నిర్మాణం, భద్రతా పనుల కోసం మేము ప్రధాని, హోంమంత్రిని అభ్యర్థించాం. వివిధ అభివృద్ధి పనులకు మాకు నిధులు ఇవ్వాలని కోరాం. మా అభ్యర్థన మేరకు రూ. 1700 కోట్లు ఇచ్చేందుకు ఆమోదించారు. అందులో మొదటి విడతగా రూ. 292 కోట్లు నిన్న విడుదలయ్యాయి. ఇందుకుగాను ప్రధాని,హోంమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని ముఖ్యమంత్రి ధామి అన్నారు. ఇక, ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. చార్‌ధామ్ యాత్రకు పోలీసులు, భద్రతా బలగాలు భారీ బందోబస్తు కల్పించాయి. అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని భక్తులకు అధికారులు సూచిస్తున్నారు.


# పరీక్షలు జరపాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని వేడుకునే దుస్థితి వచ్చింది

హైదరాబాద్ : రాష్ట్రంలో విద్యార్థులకు సంబంధించిన సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ వైఖరి కారణంగా విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి వెళుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పరీక్షలు జరపాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని వేడుకునే దుస్థితి వచ్చిందని ఆవేదన వెలిబుచ్చారు. పరీక్షలు సకాలంలో జరగకపోవడం వల్ల విద్య సంవత్సరం చదువుతున్న డిగ్రీ విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. పీజీసెట్, లాసెట్ వంటి ప్రవేశ పరీక్షలతో పాటు ఇతర పోటీ పరీక్షలు రాసేందుకు వారు అర్హత కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఇంత కీలకమైన విషయంలో ముఖ్యమంత్రి, మంత్రులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, పరీక్షలను సకాలంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలలకు ప్రభుత్వం సుమారు రూ.800 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాల్సి ఉందని హరీశ్‌రావు ఆరోపించారు. నిధులు విడుదల చేయకపోవడంతో కళాశాలలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. సరైన సమయంలో డిగ్రీ పరీక్షలు నిర్వహించాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని అభ్యర్థించాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడిందని, ఇది ప్రభుత్వ పాలనా వైఫల్యానికి స్పష్టమైన నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# గత ప్రభుత్వం దక్షిణ తెలంగాణకు చేసిన అన్యాయం స్పష్టంగా కనిపిస్తోంది

హైదరాబాద్ : ఎస్ఎల్‌బీసీ (శ్రీశైలం ఎడమ గట్టు కాలువ) సొరంగ మార్గం ప్రాజెక్టును ఎలాగైనా పూర్తి చేస్తామని, నిలిచిపోయిన పనులను పట్టించుకుని త్వరలో తిరిగి ప్రారంభిస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మిర్యాలగూడలో ఆయన ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో సాగునీటి ప్రాజెక్టులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుపైనే అధికంగా దృష్టి సారించిందని, దీనివల్ల దక్షిణ తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఎస్ఎల్‌బీసీ, దేవాదుల వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో గత పాలకులు విఫలమయ్యారని ఆయన విమర్శించారు. అంతేకాకుండా, పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టుల విషయంలోనూ తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్‌లో సాగునీటి రంగం కోసం ప్రత్యేకంగా రూ.23 వేల కోట్లు కేటాయించినట్లు ఆయన గుర్తుచేశారు. ఈ నిధులతో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు దక్షిణ తెలంగాణలోని ఇతర జిల్లాల సాగునీటి అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.

# 60 రోజుల్లోనే 339 అభివృద్ధి పనులు పూర్తి...



అమరావతి : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రికార్డు సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేసిన స్థానిక శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆయన బృందం పనితీరును రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అభినందించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న వారి నిబద్ధతను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, కేవలం 60 రోజుల వ్యవధిలోనే రూ.41 కోట్ల అంచనా వ్యయంతో 339 అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయడం ఒక విశేషమని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఇంత తక్కువ సమయంలో ఇన్ని పనులు పూర్తి చేయడం రికార్డు స్థాయి పనితీరుకు నిదర్శనమని అభివర్ణించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి, ఆయన బృందం పనితీరు స్ఫూర్తిదాయకమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పెద్దపీట వేసిందని లోకేశ్ తెలిపారు. ఈ స్వల్ప కాలంలోనే రూ.231 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను నియోజకవర్గంలో ప్రారంభించినట్లు ఆయన వివరించారు. తమపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అభివృద్ధి ఫలాలను ప్రతి గడపకూ చేర్చడంలో ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి చూపిస్తున్న చొరవ, కృషి ఆదర్శనీయమని మంత్రి కొనియాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, అభివృద్ధికి చిరునామాగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దాలనే తపన ప్రశంసనీయమని నారా లోకేశ్ వివరించారు.

# హైదరాబాద్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో ఈ మధ్య కాలంలో భారీగా క్రేజ్ తెచ్చుకున్న ప్రాజెక్ట్ ఏదైనా ఉందా అంటే అది హైడ్రానే. హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ ఏజెన్సీ(హైడ్రా)కు ప్రజల్లో మంచి ఆదరణ ఉంది. భాగ్యనగరంలో హైడ్రాకు వస్తున్న గుర్తింపును దృష్టిలో ఉంచుకుని.. దాన్ని ఇతర జిల్లాలకు కూడా విస్తరించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయిన సంగతి తెలిసిందే. భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత, చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుంది హైడ్రా. ఈ నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం హైడ్రా విభాగానికి మరిన్ని అధికారాలు అప్పగించింది. కొన్ని రోజుల క్రితం హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించినట్లుగా.. త్వరలోనే నగరంలో ప్రత్యేక హైడ్రా పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. దీనిలో భాగంగా.. ఈ నెల 8 (మే 8వ) తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్‌ను అధికారికంగా ప్రారంభించనున్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు సంబంధించి రేవంత్ సర్కార్ గతంలోనే ఉత్తర్వులు జారీ చేసింది. బుద్ధభవన్‌లోని బీ-బ్లాక్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. అలానే హైడ్రాకి విస్తృతాధికారాలు కల్పిస్తూ ప్రభుత్వం రేవంత్ సర్కార్ ఇప్పటికే గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. హైడ్రా ఏర్పాటుపై ప్రశ్నలు రావడంతో.. సర్కార్ జీహెచ్ఎంసీ చట్టం 1955ను సవరించింది. నగరంలోని జలాశయాలు, ఇతర ఆస్తులను కాపాడేందుకు అధికారిని లేదా సంస్థను ఏర్పాటు చేసే అధికారాన్ని ప్రభుత్వానికి కట్టబెడుతూ.. జీహెచ్ఎంసీ చట్టంలో కొత్తగా 374 బి సెక్షన్‌ను చేర్చింది. ఇక త్వరలో ప్రారంభం కానున్న హైడ్రా పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓగా ఏసీపీ స్థాయి అధికారి ఉండనున్నట్లు సమాచారం. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతం అంతా హైడ్రా పోలీసు స్టేషన్ పరిధిలోనికి రానున్నట్లు తెలుస్తుంది. ఓఆర్ఆర్ లోపల ఎక్కడ ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు కబ్జా అయినా.. ఇకపై హైడ్రా పోలీసు స్టేషన్‌లోనే కేసులు నమోదు చేయనున్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ రాకతో.. ఇకపై నగరంలో.. చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూముల వ్యవహారంలో జరిగే అక్రమ ఆక్రమణలపై స్థానికులు, అధికారులు నేరుగా హైడ్రా పోలీస్ స్టేషన్‌లోనే ఫిర్యాదు చేయవచ్చు. ఇప్పటివరకు సాధారణ పోలీస్ స్టేషన్లలో నమోదైన భూకబ్జా కేసులపై హైడ్రా దాడులు జరుపుతూ వస్తోంది. అయితే త్వరలోనే ఈ కేసులు సాధారణ పోలీసు స్టేషన్ల నుంచి హైడ్రా స్టేషన్‌కు బదిలీ అయ్యే అవకాశం ఉంది. హైడ్రా పోలీసు స్టేషన్ వల్ల ఈ కేసులు తర్వగా పరిష్కారం అయ్యే అవకాశం కూడా ఉంది అంటున్నారు.

## రాగల రెండు మూడు గంటల్లో భారీ వర్షాలు...

# ఏపీలో పలు జిల్లాలకు రెడ్ అలర్ట్

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో రానున్న కొన్ని గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) హెచ్చరించింది. ఈ మేరకు కొన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్, మరికొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

5 జిల్లాలకు రెడ్ అలర్ట్.. గంటకు 85 కిమీ వేగంతో గాలులు

ఏపీఎస్డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపిన వివరాల ప్రకారం, రాగల రెండు మూడు గంటల వ్యవధిలో ప్రకాశం, కృష్ణా, బాపట్ల, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ వర్షాలతో పాటు పిడుగులు పడే ప్రమాదం ఉందని, గంటకు 60 నుంచి 85 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనవసరంగా బయటకు రాకూడదని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని విజ్ఞప్తి చేశారు.

పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్.. పిడుగులతో కూడిన వర్షాలు

మరోవైపు అల్లూరి సీతారామరాజు, విజయనగరం, అనకాపల్లి, విశాఖపట్నం, కాకినాడ, కోనసీమ జిల్లాలతో పాటు వాటి పరిసర ప్రాంతాల్లోనూ వర్షాలు పడే సూచనలున్నాయని ఏపీఎస్డీఎంఏ తెలిపింది. ఈ ప్రాంతాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇక్కడ పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని, ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని పేర్కొంది.

ప్రజలకు ముఖ్య సూచనలు

వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీఎస్డీఎంఏ సూచించింది. ముఖ్యంగా హోర్డింగులు, చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, పాత భవనాల సమీపంలో నిలబడరాదని హెచ్చరించింది. ఈదురుగాలులు, వర్షాల సమయంలో సురక్షితమైన ఆశ్రయం పొందాలని, విద్యుత్ స్తంభాలు, తీగలకు దూరంగా ఉండాలని సూచించింది. రైతులు, పశువుల కాపరులు పొలాల్లో ఉండరాదని, ప్రజలు అధికారిక సమాచారం కోసం వేచిచూడాలని ఏపీఎస్డీఎంఏ ఎండీ కూర్మనాథ్ తెలిపారు.

# మరోసారి మానవత్వాన్ని చాటుకున్న మంత్రి నాదెండ్ల



అమరావతి : ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మానవతా దృక్పథంతో స్పందించి, రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి సత్వర సహాయం అందించారు. విజయవాడ నుంచి కాకినాడ వెళుతున్న సమయంలో, ఏలూరు జిల్లా భీమడోలు మండలం ఎం. నాగులపల్లి అడ్డరోడ్డు సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగిన విషయాన్ని ఆయన గమనించారు. బాధితులకు సకాలంలో చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే, జాతీయ రహదారిపై వేగంగా వెళుతున్న ఒక ఇన్నోవా కారు అదుపుతప్పి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడి రోడ్డుపై పడిపోయారు. అదే మార్గంలో తన పర్యటన నిమిత్తం వెళుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ ప్రమాదాన్ని గమనించి వెంటనే తన కాన్వాయ్‌ను ఆపాలని ఆదేశించారు. క్షతగాత్రుల పరిస్థితిని చూసి చలించిన మంత్రి, తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. హుటాహుటిన 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి సమాచారం అందించారు. అంబులెన్స్ ఘటనా స్థలానికి చేరుకున్నాక, బాధితులను త్వరగా ఆసుపత్రికి తరలించేందుకు వీలుగా తన కాన్వాయ్‌లోని ప్రోటోకాల్ వాహనాన్ని అంబులెన్స్‌కు ఎస్కార్ట్‌గా పంపాలని సిబ్బందిని ఆదేశించారు. అంతటితో ఆగకుండా, ఏలూరు జిల్లా ఎస్పీకి స్వయంగా ఫోన్ చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్, గాయపడిన ఇద్దరికీ మెరుగైన వైద్యం అందేలా చూడాలని, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. మంత్రి సమయస్ఫూర్తితో స్పందించి చేసిన సహాయం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి తన పర్యటనను కొనసాగించారు. గతంలోనూ మంత్రి నాదెండ్ల ఇలాగే రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో చికిత్స అందేలా చేసి ప్రాణాలు కాపాడారు.

# తెలంగాణ అమరుల స్మారకం ఆవిష్కరణకు రెండేళ్లు

హైదరాబాద్: అది ప్రత్యేక రాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన స్మారక జ్యోతి. గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చారిత్రక కట్టడాన్ని ఆవిష్కరించి రెండేళ్లు కావస్తోంది. కానీ ఇప్పటి వరకు సందర్శకులకు అనుమతి లేకుండాపోయింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హడావుడిగా దీనిని ప్రారంభించింది. అమరుల మ్యూజియంతో పాటు మరికొన్ని పనులు వాయిదా పడ్డాయి. అలా పెండింగ్ జాబితాలో పడిపోయిన పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు పూర్తి చేయలేదు. ఫలితంగా సందర్శకులు వెళ్లేందుకు అవకాశం లేకుండా పోయింది. సెక్రటేరియట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆవిష్కరించారు. కానీ.. తెలంగాణ అమరుల స్మారకానికి మాత్రం ఇంకా తుది మెరుగులే దిద్దలేదు. సందర్శకులను అనుమతించడం లేదు.

ఆ దిశగా అడుగు పడలేదు..

ప్రతిరోజూ వేలాది మంది పర్యాటకులు నెక్లెస్ రోడ్డుకు వస్తుంటారు. శని, ఆదివారాలు, ఇతర సెలవు రోజుల్లో వేలాది మంది ట్యాంక్‌బండ్, లుంబిని పార్కు, ఎన్టీఆర్ పార్కు, అంబేద్కర్ విగ్రహం వంటి ప్రాంతాలను సందర్శిస్తాను. వీటితో పాటు అమరుల స్మారకాన్ని బయటి నుంచి వీక్షించాల్సిందే. కానీ.. ప్రాంగణంలోకి వెళ్లేందుకు అవకాశం లేదు. తొలి, మలి దశ ఉద్యమాల్లో అమరులైన వందలాది మంది జీవితాలను సమున్నతంగా ఎత్తిపట్టేలా మ్యూజియం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉంది. తెలంగాణ ఉద్యమాలపై రూపొందించిన డాక్యుమెంటరీలను కూడా ఈ మ్యూజియంలో ప్రదర్శించేందుకు ప్రత్యేకమైన హాళ్లను ఏర్పాటు చేశారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, ఉద్యమాలపై ప్రత్యేకంగా ఒక గ్రంథాలయాన్ని సైతం ఏర్పాటు చేయాలని భావించారు. ఇప్పటి వరకు ఈ దిశగా ఒక్క అడుగు ముందుకు పడలేదు.

అలంకారప్రాయంగా జ్యోతి..

హుస్సేన్‌సాగర్ తీరాన లుంబిని పార్కును ఆనుకొని సుమారు 3.2 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన తెలంగాణ అమరవీరుల స్మారకం ప్రపంచంలోనే అపురూపమైన కళాఖండంగా నిలిచింది. ఎలాంటి అతుకులు లేని స్టెయిన్‌లెస్ స్టీల్‌తో దీని నిర్మాణం చేపట్టారు. దుబాయ్‌లో ఎంతో పేరొందిన ఫ్యూచర్ మ్యూజియానికి వినియోగించిన స్టీల్‌కు అతుకులు ఉన్నాయి. కానీ ఈ స్మారకానికి మాత్రం ఎలాంటి అతుకులు లేకపోవడం విశేషం. 85000 చదరపు అడుగుల విస్తీర్ణంలో సుమారు రూ.131 కోట్లతో గత ప్రభుత్వం దీన్ని నిర్మించింది. సందర్శకులు భవనంపై ఉన్న స్మారకజ్యోతి వరకు వెళ్లేందుకు అవకాశం ఉంది. అక్కడే ఒక రెస్టరెంట్‌ను ఏర్పాటు చేయాలని భావించారు.

ఇక భవనం రెండంతస్తుల్లో.. తెలంగాణ అమరవీరుల త్యాగాలను, వీరోచిత పోరాట గాథలను స్మరించుకునేలా గ్రౌండ్‌ఫ్లోర్‌లో చిత్రపటాలు, చారిత్రక చిహ్నాలను ఏర్పాటు చేయాలని భావించారు. ప్రేక్షకులు వీక్షించేందుకు లేదా విని తెలుసుకొనేందుకు వీలుగా ఆడియో, వీడియో హాళ్లు, గ్యాలరీలను కూడా గ్రౌండ్‌ఫ్లోర్‌లోనే ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంది. మ్యూజియంలో అక్కడక్కడా కియోస్క్‌లు, టచ్‌స్క్రీన్‌లను ఏర్పాటు చేసి వాటిద్వారా కూడా తెలంగాణ ఉద్యమ చరిత్రను, విశేషాలను భవిష్యత్‌తరాలకు తెలియజేయాలని ప్రతిపాదించారు. పై అంతస్తులో కనీసం 600 మంది కూర్చొనేందుకు వీలైన కన్వెన్షన్ హాల్ కూడా ఉంది. సాహిత్య సభలు, సమావేశాలు నిర్వహించేందుకు అనువైన హాల్ ఇది. ఆర్ట్ గ్యాలరీలను కూడా ఏర్పాటు చేయవచ్చు. కాగా.. ఇప్పటి వరకు ఏ ఒక్క ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. దీంతో స్మారక జ్యోతి అలంకారప్రాయంగానే ఉండిపోయింది.

అంబేద్కర్ మ్యూజియం తరహాలో ఏర్పాటు చేస్తే మేలు..

ప్రస్తుతం అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం వద్ద పార్లమెంట్ ఆకృతిలో ఉన్న వేదిక భవనంలో మ్యూజియం ఏర్పాటు చేసేందుకు హెచ్ఎండీఏ చర్యలు చేపట్టింది. ఇదే తరహాలో తెలంగాణ అమరుల స్మారకం వద్ద మ్యూజియం ఏర్పాటు చేస్తే తక్కువ వ్యవధిలోనే సందర్శకులను అనుమతించేందుకు అవకాశం లభిస్తుంది. మరోవైపు ప్రభుత్వ సంస్థలకు ఆ బాధ్యతలను అప్పగించకుండా తెలంగాణ అమరుల స్మారకజ్యోతి, మ్యూజియం నిర్వహణకు స్వతంత్రంగా పని చేసే ఒక సొసైటీని ఏర్పాటు చేస్తే బాగుంటుందని పలువురు ప్రతిపాదిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా అమరుల త్యాగాలను, జ్ఞాపకాలను భావితరాలకు అందజేసేందుకు అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.

# 'ఏపీలో గనుల దోపిడీ.. పెనాల్టీలో ఉన్న మైన్స్ ఓపెన్'

కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల ఇన్ని రోజులు మీడియాకి దూరంగా ఉండాల్సి వచ్చింది. క్వార్జ్ దందాను నడిపి అనిల్ వేల కోట్లు సంపాదించడానికి అసత్య ప్రచారాలు చేశారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించే హక్కు అందరికి ఉంటుంది.. మాజీ మంత్రి కాకాణికి న్యాయస్థానం మీద గౌరవం ఉంది. గత ప్రభుత్వమే కొన్ని మైన్స్ మీద 255 కోట్ల రూపాయల మేర ఫైన్ విధించింది. వాటిని వసూలు చేయాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వం మీదే ఉంది. పెనాల్టీ ఉన్న మైన్స్ ఓపెన్ చేసి మైనింగ్ చేస్తున్నారు. వందల మైన్స్ ఉంటే కేవలం 30 మైన్స్ మాత్రమే ఎందుకు ఓపెన్ చేశారు?. గత ప్రభుత్వంలో 150 కోట్ల దాకా ప్రభుత్వానికి ఆదాయం వస్తే ఇప్పుడు 30 కోట్లు కూడా రావడం లేదు. 100 మైన్స్ దాకా మూసేశారు. ఈ ప్రభుత్వంలో మైన్ మీద ఆధారపడిన కొన్ని వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయ్. వైఎస్సార్‌సీపీ హయాంలో మేము ఎవరిని బెదిరించలేదు.. ఇప్పుడు మైన్ ఓనర్స్ ని బెదిరించి.. గనులు మూయించారు. ఓనర్స్ కోర్టుకు వెళ్లారు. క్వార్జ్‌ని నమ్ముకున్న కూలీలు, సామాన్య ప్రజలు నష్టపోతున్నారు. సామాన్య ప్రజల కోసం అవసరమైతే కొట్లాడతా.. కాకాణి మీద కేసు పెట్టునట్లు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మీద కూడా కేసు నమోదు చెయ్యాలి. క్వార్జ్ అక్రమాలపై వీపీఆర్ సమాధానం చెప్పాలి.. పెద్ద మనిషి ముసుగులో ఆయన చేసిన అక్రమాలు బయటికి తీసుకొస్తాం. ఎవరి హయాంలో అక్రమ మైనింగ్ జరిగిందో చూడండి. కొండలు కొండలు గ్రావెల్.. ఇసుకను తీసుకెళుతున్నారు. గత ప్రభుత్వంలో ఏరోజు కూడా గనుల యజమానులు కోర్టుకు వెళ్ళలేదు. న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చిన ప్రభుత్వం అమలు చేయలేదు. గనుల యజమానుల సంఘం కూడా ప్రభుత్వానికి లేఖ రాసింది. మందకృష్ణ మాదిగకు చెందిన ఎంఆర్‌పీఎస్ నేతలు కూడా గనులను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు లక్ష్మి క్వార్జ్ అండ్ సాండ్ కంపెనీలో విఆర్‌పి డైరెక్టర్ గా వున్నారు. ఈ కంపెనీనే తెల్లరాయిని ఎగుమతి చేసింది. తరువాత ఫినీ క్వార్జ్ లిమిటెడ్ పేరుతో సిస్టర్ కంపెనీను ప్రారంభించారు. దీని డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి, ఆయన ఎవరో అందరికీ తెలుసు. ఈ కంపెనీ ద్వారా కూడా తెల్లరాయిని ఎగుమతి చేశారు. నేను ఏ ఒక్క గని యజమానిని కూడా బెదిరించలేదు. ఇప్పుడు వీళ్లే గనుల యజమానులను బెదిరించి వారి నుంచి మెటీరియల్ ను తీసుకుంటున్నారు. ఈ తెల్లరాయిని తీసుకువెళ్లేందుకు అనుమతులు ఇవ్వకపోయినా.. ఇచ్చినట్లు తహసిల్దార్ చెబుతున్నారు గని కాల పరిమితి ముగిసిన తర్వాత అవి ప్రభుత్వ ఆధీనంలోకి వస్తాయి. కానీ ఇలాంటి గనులన్నింటినీ స్వాధీనం చేసుకొని అక్రమ మైనింగ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూమిలో అక్రమ మైనింగ్ చేస్తుంటే కేసులు కట్టడం లేదు. రెండు రోజుల క్రితం కూడా టిప్పర్లతో తెల్లరాయి ని తీసుకు వెళుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన కొత్త విధానం ప్రకారం గనుల వద్ద ఉన్న తెల్లరాయి నిల్వలను వేలం వేస్తామని ప్రకటించారు. ప్రభుత్వం వేలం వేస్తే రూ.500 కోట్ల దాకా ఆదాయం వస్తుంది. కొన్ని గనులను అమర్ నాథ్ రెడ్డి నిర్వహిస్తున్నారు, వీటిని పరిశీలించేందుకు ఎవరినీ అనుమతించడం లేదు. గనుల వద్ద గూండాలను పెట్టారు,. అక్రమ మైనింగ్ లో భాగంగా పెద్ద ఎత్తున బ్లాస్టింగ్ చేస్తున్నారు.. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. వీటన్నిటికీ ఎంపీ వేమిరెడ్డి సమాధానం చెప్పాలి, వేమిరెడ్డి తన అనుచరుల వద్ద మాట్లాడించకుండా తానే మాట్లాడాలి. గన్నులన్నింటినీ ప్రారంభించక పోతే యజమానుల తరపున ఉద్యమం చేస్తా, గనుల్లో అక్రమాలు చేస్తున్న ఎంపీ వేమిరెడ్డిపై ఎందుకు కేసు పెట్టకూడదని ప్రశ్నిస్తున్నా. తన కంపెనీ కాకపోతే ఆయన ఎందుకు చెప్పడం లేదు?. రూ.15 వందల కోట్ల మేర ఎంపీ దోపిడీకి పాల్పడ్డారు. గతంలోనే చెప్పా.. పే బ్యాక్స్ అందరికీ ఉంటాయి, క్వార్జ్ డంప్‌ను వేలం వేయాలని డిమాండ్ చేస్తున్నా. ఇలాగే అక్రమంగా మైనింగ్ కొనసాగిస్తే అందరికీ అవకాశం కల్పించాలి, బడా బాబులకు మాత్రమే అవకాశం ఇవ్వడం మంచిది కాదు. చేస్తే అందరికీ అవకాశం ఇవ్వాలి.. లేకుంటే ఆందోళన చేస్తాం. గనుల్లో 70 శాతం మంది బాధితులు టీడీపీ వాళ్లే ఉన్నారు. సైదాపురంలో గంజాయి బ్యాచ్ తిరుగుతూ.. ప్రజలను, మహిళలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మా పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకాణిపై తప్పుడు కేసులు పెట్టారు' అని చెప్పుకొచ్చారు.

## ప్రపంచ యాత్రికుడు అన్వేష్‌పై

# హైదరాబాద్‌లో కేసు నమోదు



హైదరాబాద్ : ప్రపంచ యాత్రలు చేస్తూ, తన యూట్యూబ్ ఛానెల్ ద్వారా తెలుగు ప్రజలకు సుపరిచితుడైన యూట్యూబర్ అన్వేష్‌పై సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంలోని ఉన్నతాధికారులపై తీవ్ర ఆరోపణలు చేస్తూ, అవాస్తవ సమాచారంతో కూడిన వీడియోను ప్రచారం చేశారనే అభియోగంపై పోలీసులు సుమోటోగా ఈ కేసును స్వీకరించారు. తెలంగాణ డీజీపీ జితేందర్, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, సీనియర్ ఐఏఎస్ అధికారులు శాంతికుమారి, దానకిశోర్, వికాస్‌రాజ్ తదితరులు హైదరాబాద్ మెట్రోలో బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి అనుమతులు ఇచ్చే నెపంతో రూ.300 కోట్లు అక్రమంగా ఆర్జించారని ఆరోపిస్తూ అన్వేష్ తన యూట్యూబ్ చానెల్‌లో ఓ వీడియోను పోస్ట్ చేశాడు. ఈ వీడియోలో చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, తప్పుడు సమాచారంతో కూడినవని సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌కు చెందిన ఓ కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ ఎఫ్ఐఆర్ నమోదైంది. సదరు వీడియో ప్రజల్లో గందరగోళం సృష్టించే ఉద్దేశంతో ఉందని, ప్రభుత్వ అధికారులు, చట్టబద్ధమైన సంస్థల ప్రతిష్ఠను దెబ్బతీసేలా, వారి పరువుకు భంగం కలిగించేలా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారుల విశ్వసనీయతను ప్రశ్నించేలా, ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత, ద్వేష భావాలను రెచ్చగొట్టేలా ఆ వీడియో ఉందని పోలీసులు అభిప్రాయపడ్డారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తిచేసిన కంటెంట్ క్రియేటర్ అన్వేష్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. అన్వేష్ ప్రపంచంలోని పలు దేశాలు పర్యటిస్తూ, అక్కడి సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం వంటి విశేషాలను తన వీడియోల ద్వారా వివరిస్తూ యూట్యూబ్‌లో గణనీయమైన ఆదరణ పొందాడు.

## కాంట్రాక్టర్ మండ్ల గురప్ప

### నూతన గృహ ప్రవేశం కు హాజరైన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): ప్రముఖ కాంట్రాక్టర్, సాగునీటి సంఘం నేత మండ్ల గురప్ప నూతన గృహ ప్రవేశానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ హాజరయ్యారు.అనంతరం మండ్ల గురప్ప కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మండ్ల గురప్ప ఉన్న స్థాయి నుంచి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. గురప్ప తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటారని వారికి పార్టీ తరఫున మంచి గుర్తింపును కూడా ఇస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో మార్క్ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి , డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ చాబోలు ఇలియాస్ , తులసీశ్వర్ రెడ్డి , నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ హరిబాబు , వాహిద్ హుసేన్ మరియు నంద్యాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బీటెక్ లో రాష్ట్ర స్థాయిలో ఉన్నత ర్యాంకులో నిలిచిన యర్రగొండపాలెం వాసి - సీఎం చంద్రబాబుతో సత్కారం



ఎర్రగొండపాలెం, మండల్ రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం మండలం మొగుళ్లపల్లి గ్రామానికి చెందిన నాగరాజు వెంకటేశ్వర్లు కుమార్తె నాగరాజు అశ్విని కే ఎల్ యూనివర్సిటీలో చదువుతూ రాష్ట్ర స్థాయిలో బీటెక్ కంప్యూటర్ విభాగంలో 9.5 గ్రేడ్ తో ఉన్నత ర్యాంకులో నిలిచింది. దీంతో యూనివర్సిటీ అశ్విని ని గోల్డ్ మెడల్ తో సత్కరించింది. అంతే కాకుండా క్యాప్ జెమినీ సాఫ్ట్ వేర్ కంపెనీలో భారీ ఫ్యాకేజితో ఉద్యోగం సాధించింది. సోమవారముముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అశ్విని ని సత్కరించనున్నారు.. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కూడా పాల్గొననున్నారు. దీంతో పలువురు అశ్విని ని అభినందిస్తున్నారు

## కృతజ్ఞత భావమే సనాత ధర్మం



వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ - విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): కృతజ్ఞత భావమే సనాత ధర్మం అని ఆడమారు మఠం ఉడిపి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ ఉషా ప్రియ తీర్థ స్వామీజీ పాదయాత్ర శనివారం సాయంత్రం తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలోని డక్కిలి మండలం చేరుకుంది డక్కిలిలో వెలిసినటువంటి శ్రీదేవి భూదేవి ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని ఆదివారం ఉదయం స్వామివారు పీఠం పూజ నిర్వహించారు అనంతరం ఉపన్యాసిస్తూ శ్రీకృష్ణ నామస్మరణతో అంతఃకరణ శుద్ధి ఏర్పడుతుందని తద్వారా వైరాగ్యం పోయి అంతరాత్మ శుద్ధి ఏర్పడుతుందని తెలిపారు ప్రకృతితో మమేకమై జీవించాలని సూచించారు. మనం తీసుకుంటున్న గాలి, నీరు, భోజనం ఎవరి ద్వారా వచ్చిందో వారిపై కృతజ్ఞతాభావంతో ఉండాలని అప్పుడే సనాతన ధర్మాన్ని కాపాడగలమని ఉద్బోధించారు. మనం భూమీదకు వచ్చిన తాత్కాలిక సందర్శకులం మాత్రమేననే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని తెలిపారు. భారతదేశం గురించి తెలుసుకోవాలని, శరీరమనే క్షేత్రాన్ని ఎలా శుద్ధిగా ఉంచుకోవాలనే విషయాన్ని తెలియజేయాలని, సనాతన ధర్మం వైపు ఎలా నడవాలని పూర్వీకులు చెప్పిన విషయాలను తిరిగి తెలియజెప్పాలని, శాస్త్రాలు పాటు భగవద్గీత రామాయణం భాగవతం చదవాలని ఆదేశించారు దేశాన్ని పర్యటించడంతో జ్ఞానం కలుగుతుందనే ఉద్దేశంతో పాదయాత్రను ప్రారంభించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కర్త లేట్ (తిరుపతి సూర్యప్రకాశరావు ) కుమారులు వెంకటేశ్వర,బాలాజీ ఈశ్వరమ్మ,రత్నమ్మ మరియు డక్కిలి సబ్ ఇన్స్పెక్టర్ శివశంకర్ హిందూ సేవా సమితి సభ్యులు శేషాద్రి,గురువారెడ్డి పురోహితులు, చంద్రస్వామి డక్కీలి మండలం ప్రజలు పాల్గొన్నారు.

## మనిషి జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైనది కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



గుంటూరు, (శుభోదయం న్యూస్): ప్రేరణ , పట్టుదలతో పాటూ కఠోరశ్రమతో అద్భుతమైన విజయాలు సాధించవచ్చని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. బృందావన్ గార్డెన్స్ లోని తన కార్యాలయంలో పదవ తరగతిలో 600 కి 594 మార్కులు సాధించిన జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి కుమార్తె ఆళ్ళ యామినీ విద్యాధరిని అయన ప్రత్యేకంగా అభినందించి , స్వీట్లు తినిపించారు. ఉపాధ్యాయుల గైడెన్స్ తీసుకొని పక్కా ప్రణాళికతో చదివితే విజయాలు వాటంతట వచ్చే వశమవుతాయని అయన పేర్కొన్నారు. సృష్టిలో ఎవరికైనా రోజుకి 24 గంటలేనని , ప్రతీ విద్యార్థి సమయం విలువ తెలునుకోవాలని ముందుకు సాగాలన్నారు. మనిషి జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైందన్నారు, చదువు నుంచి దృష్టి మరల్చే వాటిపై విద్యార్థులు నిరంతరం జాగరూకతతో ఉండాలన్నారు. ఎంతో కష్టపడి చదివిస్తూ ప్రాణమంతా బిడ్డల మీదే పెట్టుకొని బ్రతికే తల్లితండ్రుల ఆశలకు తగ్గట్టుగా పిల్లలు విద్యలో రాణించాలన్నారు. యామినీ విద్యాధరి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సివిల్ సర్వీసెస్ కి ఎంపికై ప్రజలకు , సమాజానికి సేవలందించాలని పెమ్మసాని చంద్రశేఖర్ యామినీకి సూచించారు.

## 25 ఏళ్ల అపూర్వ కలయిక .. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని పాల్వాయి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2000- 2004 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఆరు నుంచి పదో తరగతి వరకు చదివిన విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత ఒక్కచోట కలుసుకుని ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. చదివిన పాఠశాల తరగతి గదులను, పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు చెప్పిన గురువులను వారు ఆహ్వానించి ఘనంగా సన్మానించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గుర్తు చేసుకుని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. పూర్వ విద్యార్థులు అందరూ ఒకే వేదికపై కలుసుకుని ఫొటోలు తీసి మధుర స్మృతులతో ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో మాజీ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## గన్నవరం విమానాశ్రయానికి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య పేరు పెట్టాలి

### ప్రముఖ న్యాయవాది వల్లభనేని నాగ పవన్ కుమార్ (నాని)



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : కృష్ణా జిల్లా గన్నవరంలోని విమానాశ్రయానికి అదే నియోజకవర్గానికి చెందిన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య పేరుతో పుచ్చలపల్లి సుందయ్య విమానాశ్రయంగా నామకరణం చేయాలని ఇబ్రహీంపట్నానికి చెందిన ప్రముఖ న్యాయవాది వల్లభనేని నాగ పవన్ కుమార్ (నాని) డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన కృష్ణా జిల్లా గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుకు లేఖను రాశారు. లేఖను పోస్టు ద్వారా పంపిన ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య స్వాతంత్ర్య సమరయోధులుగా దేశం కోసం పోరాడిన యోధులుగా, తన ఆస్తిని పేద ప్రజలకు పంచి ఇచ్చిన త్యాగ శీలిగా, మొదటి తరం రాజకీయలలో ఎంతో నీతి వంతమైన రాజకీయాలతో ప్రజల మనసులలో సుస్థిర స్థానాన్ని దక్కించుకున్న నాయకుడిగా, సైకిల్ పైన శాసన సభకు వెళ్లిన నిరాడంబరుడుగా నేటి రాజకీయ నాయకులకు విలువలతో కూడిన రాజకీయాన్ని పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి ఉమ్మడి కృష్ణా జిల్లా వాసి అయినందుకు మనందరం గర్వపడాలన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టిన ఆయనకు తల్లి దండ్రులు సుందరరామిరెడ్డిగా నామకరణం చేయగా, ఆయన మాత్రం తన పేరులో ఉన్న కులాన్ని తొలగించుకుని సుందరయ్యగా పేరు మార్చుకున్నారని తెలిపారు. మహాత్మా గాంధీజీ నాయకత్వం పట్ల ఆకర్షితుడైన ఆయన తన 17వ ఏటాలోనే స్వాతంత్ర్యోద్యమంలో చురుకుగా పాల్గొని 1930లో సైమన్ కమీషన్ వ్యతిరేక ప్రదర్శనలో, ఉప్పు సత్యాగ్రహంలోను, సహాయ నిరాకరణ వంటి ఉద్యమాలలో పాల్గొని కారాగార శిక్షను అనుభవించారని అన్నారు. 1952లో మద్రాసు పార్లమెంటు నియోజకవర్గం నుండి రాజ్య సభకు , ఆ తరువాత 1955లో గన్నవరం నియోజకవర్గం ఏర్పడ్డాక గన్నవరం నియోజకవర్గం నుండి శాసన సభ్యుడిగా ఎన్నికైన ఆయన పిల్లలు కలిగితే ప్రజా సేవకు ఆటంకం కలుగుతుందని కు.ని ఆపరేషన్ చేయించుకున్నారని తెలిపారు. తన పూర్తి జీవితాన్ని ప్రజా సేవకు అర్పించిన గొప్ప నాయకుని పేరును గన్నవరం విమానాశ్రయానికి నామకరణం చేయడం ద్వారా ఆయనకు ఘన నివాళి అర్పించన వారమవుతమని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజకీయాలకతీతంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుతో పాటు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడికి, కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడికి, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కు, రాష్ట్ర ఐటి మరియు విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ కు, రాష్ట్ర ఎక్సైజ్ మరియు మైనింగ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్రలకు ఈ లేఖను రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపినట్లు ఆయన పేర్కొన్నారు.

## మానవత స్వచ్ఛంద సేవాసంస్థ మోటమర్రి నాగవెంకట కృష్ణకుమారి పుట్టినరోజు సందర్బంగా మజ్జిగ వితరణ



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గన్నవరం సభ్యులకు మనవి. ది 4 5 2025 అనగా ఈరోజు ఉదయం పదిగంటలకు మజ్జిగ వితరణ కార్యక్రమం గాంధీచౌక్ సెంటర్ నందు చలివేంద్రం వద్ద నిర్వహించడం జరిగింది, దాతలు మోటమర్రి నాగ వెంకట కృష్ణ కుమారి పుట్టినరోజు సందర్భంగా, వారికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా శుభాకాంక్షలు,కావున మన సభ్యులందరూ కలిసి ఈ వితరణ కార్యక్రమం పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు మానవతా కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియచేయండం జరిగింది.

## పద్మభూషణ్ ఎమ్మెల్యే బాలకృష్ణకు స్వాగతం పలికిన కాంట్రాక్టర్ పోతులయ్య



శ్రీ సత్య సాయి జిల్లా ఇన్చార్జ్ వై. పోతులయ్య (శుభోదయం న్యూస్) : పద్మభూషణ్ పురస్కార (అవార్డు) గ్రహీత ప్రముఖ సినీ నటులు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందూపురం లో ఆదివారం జరిగే పౌర సన్మాన కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా కర్ణాటక బార్డర్లో బాలకృష్ణకు క్లాస్ వన్ కాంట్రాక్టర్ గడ్డంపల్లి పోతులయ్య పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చలివేంద్రం ప్రారంభించిన మంత్రి సవిత భర్త వెంకటేశ్వరరావు



శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో వై.పోతులయ్య (శుభోదయం న్యూస్) : పెనుకొండ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు వేసవి కాలం ఎండలు విపరీతంగా ఉన్న దృష్ట్యా ప్రయాణికులకు, బాటసారులకు దాహం తీర్చాలని ఉద్దేశంతో రాష్ట్ర బీసీ సంక్షేమ, ఈడబ్ల్యూఎస్, చేనేత జౌళి శాఖా మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రమును మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల, ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో



మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు, మునిమడుగు వెంకటరాముడు, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, మండల కన్వీనర్ సిద్దయ్య, రమణమ్మ, సర్పంచి శ్రీనివాసులు, మాజీ సర్పంచి అశ్వర్థప్ప, టైలర్ ఆంజనేయులు, పాలడుగు చంద్ర, త్రివేంద్ర, బాబుల్ రెడ్డి, సాయి ప్రసాద్, రామలింగ, మావటూర్ గోపాల్, రేపటి సుబ్రహ్మణ్యం, రామకృష్ణారెడ్డి, అస్లాం, ఈశ్వరయ్య, వేణు, చంద్రకాంతమ్మ, షిఫారం చంద్ర, నారాయణ నాయక్, పులుగూర శ్రీనివాసులు, కురబ నంజుండ, షమీ, బిజెపి రామకృష్ణ, హనుమంతు, జనసేన శ్రీదేవి, కృష్ణమూర్తి, బండల నూర్, కటికర ఖన్నా, మాధవరెడ్డి, ఈ.రాము, నారాయణ, బోయ సోము, గోపి కృష్ణ, చెంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎం పి బి కె పార్థసారథిని మర్యాదపూర్వకంగా కలిసిన విద్యుత్ శాఖ ఎస్ ఈ సంపత్ కుమార్



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో వై పోతులయ్య (శుభోదయం న్యూస్): అనంతపురం పట్టణంలోనీ హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి నివాసంలో ఎంపీ బి కే పార్థసారథిని శ్రీసత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఈ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సంపత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసారు. ఈ సందర్భంగా ఎం పీ పార్థసారథి మాట్లాడుతూ జిల్లాలో విద్యుత్ సమస్యలను లేకుండా చూడాలని తెలిపారు.


## అంబేద్కర్ జయంతి, జై భీమ్ ర్యాలీ విజయోత్సవసభ బహుజన చైతన్య వేదిక రాష్ట్ర,జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు



శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో వై. పోతులయ్య (శుభోదయం న్యూస్) : బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న నిర్వహించిన అంబేద్కర్ జయంతి, జై భీమ్ ర్యాలీ, విజయవంతం మహోత్సవం సభ బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ అధ్యక్షతన ఆదివారం పెనుకొండ పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందు నిర్వహించారు.ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ముఖ్య అతిథులకు, బహుజన చైతన్య వేదిక కార్యవర్గ సభ్యులకు, పాల్గొని విజయవంతం చేసిన బహుజన లందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు. సమావేశంలో బహుజన చైతన్య వేదిక రాష్ట్ర, జిల్లా కార్యవర్గాన్ని



ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.బహుజన చైతన్య వేదిక రాష్ట్ర జిల్లాల కార్యవర్గంరాష్ట్ర అధ్యక్షులు: హెచ్. శివరామకృష్ణ హైకోర్టు న్యాయవాది,రాష్ట్ర ఉపాధ్యక్షుడు: రంగేపల్లి నాగరాజు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి: పెనుకొండ రవి కుమార్,రాష్ట్ర కార్యదర్శి: గుడిబండ భూతరాజు,రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు: రొద్దం బాబు ప్రసాద్,రాష్ట్ర గౌరవ సలహాదారులు1: చాలాకూరు హనుమంతప్ప(2)బీచగానిపల్లి రామాంజినప్ప,రాష్ట్ర గౌరవ సలహాదారులు(3): పీ సూర్యనారాయణ(4)మునిమడుగు నరసింహప్ప,రాష్ట్ర కోఆర్డినేటర్:హిందూపూర్ యం.ఆనంద్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్:హిందూపురం నాగార్జున,రాష్ట్ర ట్రెజరర్: రాంపురం రామాంజినప్ప.రాయలసీమ ఇంచార్జి: వై హెచ్ అంజినప్ప,రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ : రోళ్ళమంజునాథ,జనరల్ సెక్రటరీ:గోరంట్ల సురేష్రీజినల్ జాయింట్ సెక్రటరీ:అగలీ లోకేష్.జిల్లా కమిటీఅనంతపురం - శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు: చల్లాపల్లి ఈశ్వర్,జిల్లా ఉపాధ్యక్షులు: కోనాపురం కొల్లప్పగౌరవ అధ్యక్షులు:రంగేపల్లి



కదిరప్ప,పైడేటి గంగాధరప్ప,అమరాపురం కెంచప్ప,జిల్లాకోఆర్డినేటర్:కంబాలపల్లి నరేష్ జిల్లా యూత్ కమిటీజిల్లా యువజన అధ్యక్షులు పెనుకొండ శశికుమార్, పవన్ కుమార్,జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ :పైడేటి రామదాస్ జిల్లా వర్కింగ్ ప్రెసిసిడెంట్స్ :కోనాపురం మూర్తి, రొద్దం తిరుపతయ్య జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ:ఎర్రగుంట కుమార్జిల్లా యూత్ సెక్రటరీ: మందలపల్లి రామాంజి గమనిక:అతి త్వరలో ప్రతి మండల కమిటీలు మరియు ప్రతి కమిటీలోనూ ఒక సోషల్ మీడియా ఇంచార్జి ల నియామకం ఉంటుందని తెలిపారు.

## సగరుల సామాజిక, ఆర్థిక రాజకీయ అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో వై.పోతులయ్య )శుభోదయం న్యూస్ ) : ఉప్పర/ సగరుల సామాజిక ,ఆర్థిక,రాజకీయ అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఉప్పర/సగర సంగం రాష్ట్ర నాయకులు, మంత్రి భర్త వెంకటేశ్వరరావు, పెనుగొండ పట్టణ టిడిపి అధ్యక్షులు శ్రీరాములు, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డి ఆంజనేయులు తెలిపారు.శ్రీ సత్యసాయి జిల్లా సోమందేపల్లి మండల కేంద్రంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.సోమందేపల్లి కొత్తపల్లి క్రాస్ వద్ద గల భగీరథ మహర్షి విగ్రహానికి



పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ సగరుల అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు,బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, కట్టుబడి ఉన్నారన్నారు. బిసి ల అభివృద్ధి కొరకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక బీసీ కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి అభివృద్ధి కోసం కృషి చేస్తుందని అందులో భాగంగా ఇప్పటికే దాదాపు మేజర్ కమ్యూనిటీలకు బీసీ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి చైర్మన్లు ప్రకటించడం జరిగింది. అదేవిధంగా తొందర్లోనే ఉప్పర సగర కార్పొరేషన్ చైర్మన్ కూడా ప్రకటించడం జరుగుతుందని పేర్కొన్నారు, భగీరథ మహర్షి జయంతిని రాష్ట్ర పండుగ గా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ కృషి వల్ల ఈరోజు భగీరథ మహర్షి జయంతి రాష్ట్ర పండగ గా జరుగుతోందని,అదేవిధంగా వాల్మీకి మహర్షి జయంతి, జ్యోతిరావు పూలే జయంతి, వడ్డే ఓబన్న జయంతి, అంబేద్కర్ జయంతి వేడుకలు రాష్ట్రస్థాయిలో రాష్ట్ర పండుగగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ విధంగా బడుగు బలహీన వర్గాలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నాయకులు పేర్కొన్నారు..సామాజికంగా, ఆర్థికంగా,రాజకీయంగా సగరుల అభివృద్ధే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమన్న ఎన్డీఏ కూటమి నాయకులు/సగర కుల సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవతమ్మ భర్త వెంకటేశ్వరరావు, ఉప్పర సగర సంఘం రాష్ట్ర నాయకులు రంగేపల్లి రమణ,మాజీ జెడ్పిటిసిలు నారాయణస్వామి, చిన్నప్పయ్య, సూర్యనారాయణ ,రామకృష్ణ లు,వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, సోమందేపల్లి టిడిపి కన్వీనర్ సిద్ధ లింగప్ప, పెనుకొండ కన్వీనర్ శ్రీరాములు,రుద్దం మాజీ ఎంపీపీ ఉప్పర నరసింహులు, బీసీ కార్యదర్శి శాసనకోట వెంకటేశులు, మాజీ ఎంపీపీ వెంకటేశులు, రమణమ్మ చంద్రకాంతమ్మ, మరియు ఉప్పర/సగర సంఘం నాయకులుఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, సగర సంఘ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ఈ సి గా రాజశేఖర్...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తుగ్గలి మండల ఇన్చార్జి కన్సల్టెంట్ ఇంజనీర్ ( ఈసీ) గా రాజశేఖర్ ను నియమిస్తూ జిల్లా ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. తుగ్గలి లో పనిచేస్తున్న ఇంచార్జి కన్సల్టెడ్ ఇంజనీర్ ప్రదీప్ కుమార్ పత్తికొండ మండలానికి బదిలీ పై వెళ్లడంతో ఇక్కడే పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ రాజశేఖర్ కు అదనంగా ఇన్చార్జి కన్సల్టెంట్ ఇంజనీరుగా నియమిస్తూ జిల్లా ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కన్సల్టెంట్ ఇంజనీర్ రాజశేఖర్ మాట్లాడుతూ మండలంలోని ఉపాధి హామీ పథకం శ్రామికులకు వేతనాలు సక్రమంగా సకాలంలో అందే విధంగా ఉన్నతాధికారులు, స్థానిక అధికారుల సూచనలు, సలహాలతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తానని ఆయన తెలిపారు. అందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలి. జొన్నగిరి ఎస్సై ఎన్ సి మల్లికార్జున..



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ):మండలంలోని జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోనే రౌడీ షీటర్లు నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని జొన్నగిరి ఎస్సై ఎన్ సి మల్లికార్జున తెలిపారు. ఆదివారం జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రౌడీ షీటర్లు నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని ఎస్సై ఎన్ సి మల్లికార్జున కౌన్సిలింగ్ ఇచ్చారు. నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా రౌడీ షీటర్లకు ,నేర చరిత్ర గల వారికి, చెడు నడవడిక కలిగిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. వీరంతా సత్ప్రవర్తన తో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని సూచించినట్లు తెలిపారు. ఇంకా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఇకనుంచి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రౌడీషీటర్లకు హెచ్చరించారు.

## తెదేపా విస్తృత స్థాయి సమావేశం జయప్రదం చేయండి తెలుగుదేశం పార్టీ కన్వీనర్ రాజశేఖర్



నల్లచెరువు, మండలం రిపోర్టర్ - మాలిక్ బాషా, మే 04 (శుభోదయం న్యూస్) : మండల తెదేపా విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ రాజశేఖర్ పిలుపునిచ్చారు.ఆదివారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక గీతా మందిరంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో నేడు ఉదయం 9:30కి తెదేపా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి కదిరి నియోజకవర్గం శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ హాజరవుతారన్నారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు,యూనిట్,బూత్ క్లస్టర్ ఇంచార్జ్ లు,తెదేపా కుంటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిగా నిర్వహిస్తున్న విస్తృతస్థాయి సమావేశానికి ప్రతి ఒక్క తెదేపా సీనియర్ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

## కళాకారులకు తప్పెట్ల ఉచితంగా పంపిణీ చేసిన ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెక్కా పకీరప్ప...




తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్) : మండల పరిధిలోని చిన్న జొన్నగిరి గ్రామంలో ఆదివారం కళాకారులకు తప్పెట్లను ఏపీ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెక్కా పకీరప్ప ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుత్తి మండలం, లచ్చాను పల్లె గ్రామానికి చెందిన కళాకారులకు తాను ఉచితంగా తప్పెట్లను పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. త్వరలో మరికొన్ని గ్రామాలలోనే కళాకారులకు తప్పెట్లను ఉచితంగా పంపిణీ చేస్తానని తెలిపారు .ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నేతలు బోయ రామాంజనేయులు, బోయ వీరేష్ ,ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర యువసేన అధ్యక్షుడు ఆవుల రాము, ఇమ్రాన్, సతీష్ బాబు, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసత్యసాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు ఉషశ్రీచరన్ కు ధన్యవాదాలు



శ్రీ సత్య జిల్లా బ్యూరో వై. పోతులయ్య (శుభోదయం న్యూస్ ): పెనుకొండ మండల వైయస్సార్సీపి ఉపాధ్యక్షులుగా కురుబవాండ్లపల్లి చెన్నకేశవులు, సెక్రటరీగా ఆంజనేయులును నియమించినందుకు శ్రీసత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ ని చెన్నకేశవులు, ఆంజనేయులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి ధన్యవాదములు తెలిపారు. అదేవిధంగా వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని మాజీమంత్రి ఉష శ్రీచరణ్ కు తెలిపారు.

## ఏకత్వ పాఠశాలలో ఘనంగా స్విమ్మింగ్ పూల్ ప్రారంభం



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) :స్విమ్మింగ్ అనేది ఒక సామాజిక క్రీడ. ఇది ఫిట్‌నెస్, కండరాల బలం, శ్రేయస్సును పెంచడానికి సహాయపడుతుందని నందిగామ లోని ప్రముఖ విద్యావేత్త అమరనేని రమేష్ బాబు అన్నారు. వీర్లపాడు మండలం పొన్నవరం గ్రామంలోని ఏకత్వ పాఠశాలలో జాతీయ ప్రామాణాలతో కూడిన ఈతకొలను స్విమ్మింగ్ పూల్ ను ఆదివారం ఉదయం అమరనేని రమేష్ బాబు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ స్విమ్మింగ్ మొత్తం శరీరాన్ని వ్యాయామం చేస్తుందని ఇది ఫిట్‌నెస్ స్థాయిని మెరుగుపరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ డైరెక్టర్స్ అమరనేని మనోజ్, కార్తీక్, శాంతి, పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు ఐశ్వర్య సాంబశివన్, వ్యాయామ విద్య విభాగాధిపతి విజయ్ కుమార్ గోగులమూడి, పాఠశాల ఇంచార్జ్ గ్రంధి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు బ్రహ్మం కోనేటి, ప్రసన్న, సుమలత, భవాని, విద్యాధరి, గాయత్రి, శివరాం ప్రసాద్, సైదా, హేమంత్ పాఠశాల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పద్మభూషణ్ అవార్డు గ్రహీత సినీ నటులు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు పౌర సన్మానం



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో వై పోతులయ్య )శుభోదయం న్యూస్) : ఇటీవల భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా దేశ రాజధాని ఢిల్లీలో పద్మభూషణ్ అవార్డును సినీ నటులు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అందుకున్నారు. అవార్డు అందుకున్న సందర్భంగా హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణకు శ్రీ సత్య సాయి జిల్లాలోని ఎంపీలు ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు హిందూపురం నియోజకవర్గం పౌరులు అందరూ పౌర సన్మానం చేయాలని నిర్ణయించి ఆదివారం హిందూపురం పట్టణంలోని ఎంజీఎం పాఠశాల మైదానంలో పౌర సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమంలో హిందూపురం ఎంపీ బి కే పార్థసారథి,మంత్రి సరిత, మాజీ మంత్రి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్, పల్లె సింధూర రెడ్డి, సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు కొల్లగుంట వడ్డే అంజనప్ప, హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి రమేష్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ను పౌర సత్కారం తో ఘనంగా సత్కరించారు. పద్మభూషణ్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథి , మంత్రి సవితమ్మ, ఇతర ప్రజా ప్రతినిధులు హిందూపురం



ఎమ్మెల్యే బాలకృష్ణ సినీ రంగానికి చేసిన సేవలను, ప్రజా ప్రతినిధిగా హిందూపురం నియోజకవర్గం అభివృద్ధి గురించి తెలియజేసి ఆయన సేవలను కొనియాడారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు కౌన్సిలర్లు బీపీ మంజుల దుర్గా నవీన్, నాగేంద్రమ్మ, రాఘవేంద్ర, కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరిమళ, టిడిపి నాయకులు, అభిమాన సంఘాల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లిని దర్శించుకున్న పిడుగురాళ్ల జడ్పీటీసీ శ్రీ జంగా వెంకటకోటయ్య



పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ శీనివాసరావు (శుభోదయం నూస్): పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణం నందు గ్రామ దేవతగా కొలువైయున్న శ్రీ గంగమ్మ తల్లి జన్మదిన తిరునాళ్ళ మహోత్సవం సందర్భంగా గంగమ్మ తల్లిని దర్శించుకున్న పిడుగురాళ్ల జడ్పీటీసీ శ్రీ జంగా వెంకటకోటయ్య.

## ఆస్తి తగాదాల్లో మూకుమ్మడిగా దాడి



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం సీతారాంపేట గ్రామ దళితవాడ నందు శ్రీవరం. లక్ష్మీనారాయణ అనే వ్యక్తిని సమీప బంధువులు మూకుమ్మడిగా దాడి చేశారు. బాధితుడు తెలిపిన వివరాలు ప్రకారం చిట్టేటి హర్షవర్ధన్, ,పోతురాజు మనోహర్, పోతురాజు రమేష్ ఓజిలి సుధాకర్ , అను నలుగురు వ్యక్తులు కలిసి ఆస్తి భాగ పరిష్కారాల విషయమై తన స్వగ్రామమైన సీతారాంపేట దళితవాడలోని ఇంటికి పిలిపించి అతనిపై హత్యాయత్నానికి పాల్పడ్డారని బాధితుడు వాపోయాడు. పోలీసులు అతనిపై దాడి చేసిన వారిని తగు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాధితుడు తెలిపాడు. బాధితుడు శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.

## శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలలో పాల్గొన్న మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా బిసి వెల్ఫేర్ కార్యాలయంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ భగీరధుడు వారి పూర్వ పితామహులకు స్వర్గప్రాప్తి కల్పించుటకు దివి నుండి గంగను భువికి దిగివచ్చేలా చేశారని, ఆ మహాప్రయత్నం చేసి జలంను భూమిపై తెచ్చిన ఆ మహానీ యుడిని స్మరించడం మనందరి బాధ్యత అని కొనియాడారు .. ఈ కార్యాక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , జిల్లా బిసి సంక్షేమ అధికారి ఆర్.ఓబులేసు , నంద్యాల జిల్లా సగర సంఘం జిల్లా అధ్యక్షులు ఉప్పరి సురేష్ కుమార్ , సగర సంఘం నాయకులు టీవై.శివయ్యగారు , బాల రాజుగారు , బాలజిగారు , చిన్నయ్యగారు, ఇతర సంఘ నాయకులు మరియు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ (ఏబిసిడి) వర్గీకరణ జీవో అమల్లోకి వచ్చిన సందర్భంగా



పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్) మే 4: ఎస్సీ వర్గీకరణ సుదీర్ఘ పోరాటంలో 16 సంవత్సరాలు ప్రత్యక్షంగా ఉద్యమంలో పాల్గొని ఈనాటి వరకు కూడా ఎమ్మార్పీఎస్ కు అండదండలుగా సపోర్ట్ చేస్తున్నందుకు ఎమ్మార్పీఎస్ చిరకాల వాంఛ ఏబిసిడి వర్గీకరణ జీవో విడుదలైన (అమలలోకి) వచ్చిన సందర్భంగా ఈరోజు పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ నీ సోదా అనిత రామకృష్ణ హనుమకొండలో తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలబోకెను అందించి ఎమ్మార్పీఎస్ జ్ఞాపికను అందించిన ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ ఎంఆర్పీఎస్‌జాతీయ అధికార ప్రతినిధి బుర్ర తిరుపతి మాదిగ ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి మాదిగ ఎంఆర్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ ఎం ఎస్ ఎఫ్ కే యూ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్ మాదిగ రీసెర్చ్ స్కాలర్ నాగరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ



పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్) మే 4: చిన్నారులను ఆశీర్వదించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ ఈరోజు పరకాల మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొచ్చు జేపీ (బాబురావు)-సుమలత దంపతుల కుమారులు చైతన్య - అఖిల్ లకు దోతీ (పంచ కట్టుట) కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ ,మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొచ్చు జెమిని, మడికొండ ప్రమోద్, మంద మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ జాతీయులు వెంటనే భారతదేశం విడిచిపోవాలి
## అక్రమంగా ఉన్న పాకిస్తాన్, జాతీయులపై కార్డన్ సెర్చ్ నిర్వహించాలి



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) మే-04: భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులు వెంటనే భారతదేశం నుండి వెళ్ళిపోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్. దుగ్యాల ప్రదీప్ కుమార్. ఆదేశాల మేరకు బిజెపి పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని కమాన్ చౌరాస్తాలో పాకిస్తానీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగినది.బిజెపి పట్టణ అధ్యక్షులు పేంజర్ల రాకేష్ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ మాట్లాడుతూ, గత నెలలో కాశ్మీర్లోని పాహల్గామ్ లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కేవలం హిందువులను మాత్రమే టార్గెట్ చేసి జరిపిన మరణకాండ నేపథ్యంలో భద్రతా కారణాల వల్ల భారత దేశ ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులకు అన్నిరకాల వీసాలను రద్దు చేసింది. వారిని భారతదేశం నుండి వెళ్ళిపోవాలని కోరింది. ఈ నిర్ణయం 2025 ఏప్రిల్ 27 నుండి అమలులోకి వచ్చింది. పర్యాటక వీసా, వ్యాపార వీసా ఇతర అన్ని రకాల వీసాలను భారత ప్రభుత్వం రద్దు చేయడం జరిగింది.ఈ విసాలతో ఉన్న వారందరినీ వెళ్ళిపోవాలని భారతదేశం ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులను కోరింది.భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులకు ఇచ్చిన గడువు ముగిసినది కావున భారతదేశం నుండి వెళ్ళిపోవలసి ఉంటుంది, ఒకవేళ మన తెలంగాణ ప్రాంత వ్యాప్తంగా,అలాగే మన పెద్దపల్లి ప్రాంతంలో ఎవరైనా పాకిస్థాన్ పౌరులు అనధికారికంగా ఉంటే వారిని వెంటనే పోలీస్ వారు గుర్తించి వారిపై చట్టరీత్యా చర్యలు తీలుకోవాలని పెద్దపల్లి అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, సీనియర్ నాయకులు తంగెడా రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఈర్ల శంకర్ రాజాం మహంత కృష్ణ కలవల శ్రీనివాస్ రెడ్డి ఎర్రోళ్ల శ్రీకాంత్ పడాల శ్రీధర్. గుడ్ల సతీష్ పడాల శ్రీను. మామిడి ఉమేష్ బొడ్డుపల్లి అంజి.మోడీ సతీష్ వేణు. మధుకర్ అంజి శివ సాయి సురేందర్ మహేష్ కుమార్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీల ఐక్యతకు భగీరథ ప్రయత్నం
## జాతీయ బీసీ సంక్షేమ సంఘం
## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) మే-04: పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో భగీరథ జయంతిని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రంగారెడ్డి అధ్యక్షత వహించగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న.శ్రీమన్నారాయణ మాట్లాడుతూ. ప్రభుత్వ పరంగా భగీరథ జయంతిని జరుపుతూ ఆయన చారిత్ర ఇతివృత్తం సమాజానికి తెలియజేయడం సంతోషదాయకమని అన్నారు. గంగను బువి నుండి దివి కి తీసుకువచ్చిన భగీరథ మహర్షి చరిత్ర ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు .భగీరథ సామాజిక వర్గానికి చెందిన ఉప్పరి సాగర కులస్తులు బీసీల ఐక్యతకు భగీరథ ప్రయత్నం జరపాలని ఈ సందర్భంగా తాడూరి శ్రీమన్నారాయణ పిలుపునిచ్చారు. ఆయా మహనీయుల ఉత్సవాలను కుల ఉత్సవాలుగా మార్చేశారని శ్రీమన్నారాయణ ఆవేదన చెందారు. జరగబోయే దేశవ్యాప్త కులగనలలో భాగంగా సాగర ఉప్పర కులస్తులు భాగస్వామ్యమై వారి సామాజిక స్థితిని సర్వే అధికారులకు చెప్పాలని కోరారు. సర్దార్ సార్వాయ్ పాపన్న జయంతికి గౌడ కులస్తులు హాజరవుతున్నారని, చాకలి ఐలమ్మ జయంతికి రజకులు హాజరవుతున్నారని, కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతికి పద్మశాలీలు హాజరవుతున్నారని అన్నారు. ఈ త్యాగదనులందరూ కులాల మతల కు అతీతంగా సమాజ అభివృద్ధికి పోరాటాలు జరిపారని తెలిపారు. వీరిని ఒక కులానికి వర్గానికి అంటగట్టి ఎవరికి వారు తక్కువ స్థాయికి దిగదార్చుకుంటున్నారని తెలిపారు. త్యాగదనుల పోరాటాలు సేవలు సమాజంలో సార్వజనితమని తెలిపారు. నాగరికత పుట్టినప్పటి నుండి సాగర ఉప్పరుల చరిత్ర నిర్మాణమైందని అన్నారు. పెద్దపెద్ద పట్టణాలు నగరాలు నిర్మించడంలో సాగర కులస్తుల మేధస్సు గర్వించ తగ్గదని తెలిపారు. నాగరికత నిర్మాణంలో సాగర్ కులస్తుల పాత్ర వెలకట్టలేమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అభివృద్ధి సంక్షేమ అధికారి రంగారెడ్డి పెద్దపల్లి సాగర ఉప్పర సంఘం నాయకులు లక్ష్మణ్ లతో పాటు వెంకటేశం శ్రీనివాస్ సాగర్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నర్సంపేట కాన్స్టిట్యూషన్
## నెక్కొండ మండల్ ప్రధాన కార్యదర్శిగా గడ్డల సతీష్



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్):నెక్కొండ మండలం ప్రధాన కార్యదర్శిగా నాకు అవకాశం కల్పించినటువంటి వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గంట రవికుమార్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మరియు నెక్కొండ మండల అధ్యక్షులకు మండల నాయకులకు మరియు జిల్లా నాయకులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు. పార్టీ ఆదేశం సారంగా నాకు ఇచ్చినటువంటి బాధ్యతలను భారతీయ జనతా పార్టీ బలోపేతానికి నేను ఎల్లవేళలా పార్టీ కోసం ప్రజల కోసం నిరంతరం పోరాడుతానని రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా పోరాడుతానని నాకు ఇచ్చినటువంటి అవకాశాన్ని వమ్ము చేయకుండా నిరంతరం ప్రజాసమస్యల మీద ప్రశ్నిస్తూ పోరాడుతానని తెలియపరుస్తూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## రోడ్డు ప్రమాదంలో భార్య మృతి, భర్త-బిడ్డ పరిస్థితి విషమం



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): మండల కేంద్రమైన ఏనుకూరులో సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా, ఆమె భర్త మరియు కుమార్తె తీవ్రంగా గాయపడ్డారు. రామ తండా గ్రామానికి చెందిన సోడియం బ్రహ్మ, ఆయన భార్య సంధ్య (38), కుమార్తె అమృతలు ద్విచక్ర వాహనంపై ఏనుకూరు ప్రధాన కేంద్రానికి వెళ్తుండగా, మణుగూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వెనుక నుంచి





ఢీకొన్నట్లు ఎస్ఐ రఫీ తెలిపారు.ఈ ఘటనలో ముగ్గురికీ తీవ్ర గాయాలు కాగా, స్థానికులు 108 సేవల ద్వారా బాధితులను ఖమ్మం ఆసుపత్రికి తరలిస్తుండగా, సంధ్య మార్గమధ్యలో మృతి చెందినట్లు వెల్లడించారు. బ్రహ్మ మరియు అమృతల పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని సందర్శించిన ఎస్ఐ రఫీ, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొన్నారు.

## కిడ్నీ బాధితునికి 10000 రూపాయల ఆర్థిక సహాయం.
## జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో వాకర్స్ ఆధ్వర్యంలో





గోదావరిఖని, టౌన్ రిపోర్టర్ – సురేష్, శుభోదయం న్యూస్) : స్థానిక గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో వాకర్స్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ లో నివసిస్తూ బట్టల దుకాణంలో సుమాస్తా గా వృత్తిని నిర్వహిస్తూ సుమారు 5 నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న శశి ప్రసాద్ తను రెండు కిడ్నీలు చెడిపోయి చాలా ఇబ్బందికరమైన పరిస్థితుల్లో తనకున్నటువంటి ప్రాబ్లమ్స్ అంజనిపుత్ర ఎస్టేట్స్ డైరెక్టర్ కుంట కుమార్ మరియు అతని టీం సభ్యులు చైర్మన్ గుర్రాల శ్రీధర్ కి వివరించగా తన వంతుగా 10000.వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది అంజనిపుత్ర ఎస్టేట్స్ చైర్మన్ అండ్ ఎండి కు వాకర్స్ బృందం తరఫున ప్రత్యేకమైన దన్యవాదములు తెలియజేశారు.

## సమరశీల పోరాటాల ద్వారానే కార్మిక హక్కులను కాపాడుకోగలుగుతాము
## ఐ. కృష్ణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి ఎల్ బి కే ఎస్ (ఐ ఎఫ్ టీ యు)



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టీ యు) రామగుండం రీజియన్ విస్తృత స్థాయి సమావేశం గోదావరిఖని ఐఎఫ్టియు కార్యాలయంలో కామ్రేడ్ ఈ రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం విలీనం తర్వాత రామగుండం రీజన్లో కూడా ఈ జనరల్ బాడీ సమావేశంలో జి ఎల్ బి కే ఎస్ ఉమ్మడి కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జి ఎల్ బి కే ఎస్ (ఐ ఎఫ్ టీ యు) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ కృష్ణ . మాట్లాడుతూ సింగరేణి గని కార్మికుల వారి హక్కుల కోసం నిస్వార్థంగా నిజాయితీగా పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందని జి ఎల్ బి కే ఎస్ ( ఐ ఎఫ్ టు యు )అనేక ఆటుపోట్లను ప్రభుత్వ నిర్బంధాన్ని సింగరేణి యాజమాన్య నిరంకుశ విధానాలను ఎదుర్కొన్నదని ఈ సంఘం నాయకులు కామ్రేడ్ యు రాములు, కామ్రేడ్ కుమారస్వామిల



తో పాటు ఎంతోమంది కార్మిక నాయకులు అమరులయ్యారని ఆ యొక్క అమరు ల పోరాట స్ఫూర్తితో సంఘాన్ని బలోపేతం చేసి నిత్యం కార్మిక సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని అలాగే మే 20న జరుగు అఖిలభారత సమ్మెను సింగరేణి కార్మికుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించి విజయవంతం చేయాలని కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మోడీ అమిత్ షా ప్రభుత్వం 70 ఏళ్ల స్వతంత్ర భారతంలో అమలు అయిన కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడు లు గా తీసుకొచ్చి కార్పొరేట్ శక్తులకు కార్మికులను కట్టు బానిసలుగా చేసే గుట్టలకు పొడగట్టిందని ఈ నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక వ్యతిరేకమైనయని కార్పోరేట్ పెట్టుబడుదారులకు అనుకూలమైన వని భారత కార్మిక వర్గం ఇచ్చిన ఈ సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు.అనంతరం రామగుండం రీజియన్ మరియు డివిజన్ ల నూతన కార్యవర్గాలను ఎన్నుకోవడం జరిగింది. రామగుండం రీజియన్ కమిటీ అధ్యక్షులుగా బి అశోక్, ఉపాధ్యక్షులుగా తొట్ల రాయమల్లు, కార్యదర్శిగా ఈదునూరి ఈ రామకృష్ణ , సహాయ కార్యదర్శిగా చింతల శేఖర్ , కోశాధికారిగా గుండేటి మల్లేశం, కార్యవర్గ సభ్యులుగా ఎస్ ప్రసాద్, ఎన్ సి బాబు, పి మొండయ్య, బి కిరణ్, ఏ చంద్రయ్య, దాసరి నర్సయ్య, కే తిరుపతి, ఎం నారాయణ. లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆర్ జీ 1. డివిజన్ కమిటీ.అధ్యక్షులుగా ఎస్ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా ఎన్సీ బాబు, కార్యదర్శిగా చింతల శేఖర్, సహాయ కార్యదర్శిగా పి మొండయ్య, కోశాధికారిగా బి కిరణ్, కార్యవర్గ సభ్యులుగా ఇర్ఫాన్, శ్రీకాంత్, శ్రీనివాస్, రాజకుమార్, తిరుపతి లను ఏకగ్రీవంగా అనుకోవడం జరిగింది. ఆర్.జి 2 అండ్ 3 డివిజన్ కమిటీ అధ్యక్షులుగా తొట్ల రాయమల్లు ఉపాధ్యక్షులు గా దాసరి నరసయ్య, కార్యదర్శిగా చంద్రయ్య , సహాయ కార్యదర్శిగా కె తిరుపతి, కోశాధికారిగా ఎం నారాయణ. లను ఎన్నుకోవడం జరిగింది.ఈ జనరల్ బాడీ సమావేశంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్ జిల్లా నాయకులు దుర్గం పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## మే 7 లోపు ఆస్తి పన్ను పై
## రాయితీని సద్వినియోగం చేసుకోండి.
## అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)
## రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ




రామగుండం, మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) : ఎర్లీ బర్డ్ ఆఫర్ లో భాగంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఆస్తిపన్ను చెల్లించిన వారికి ఐదు శాతం రాయితీ వర్తించే పథకానికి రామగుండం నగర ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తున్నది.శనివారం నాటికి రామగుండం నగర పాలక సంస్థ 47.6 శాతం పన్ను వసూళ్లు సాధించి రాష్ట్రంలోని మునిసిపల్ కార్పొరేషన్ లన్నింటిలో మొదటి స్థానంలో కొనసాగుతున్నది.రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ గా వ్యవహరిస్తున్న అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అరుణశ్రీ ఎర్లీ బర్డ్ ఆఫర్ ప్రకటించిననాటి నుండి ప్రతిరోజూ సంబంధిత అధికారులు,సిబ్బందితో సమీక్షిస్తూ పన్ను వసూళ్లు పెరిగేలా చైతన్య పరుస్తున్నారు. దీంతో నగర పాలక సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సరం ఆస్తిపన్ను మొత్తం డిమాండ్ రూ 18 కోట్ల 94 లక్షలు కాగా సుమారు 9 కోట్ల రూపాయలకు పైగా ఇప్పటికే వసూలు అయింది. కాగా ఐదు శాతం రాయితీ పథకం ముగింపు గడువు మరో మూడు రోజుల్లో మే 7వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో త్వరపడి పన్ను చెల్లించి ఐదు శాతం రాయితీ పథకం సద్వినియోగం చేసుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ ఒక ప్రకటనలో పన్ను చెల్లింపుదారులను కోరారు.

## స్వేరో నెట్వర్క్ ములుగు జిల్లా
## ఈసీ నెంబర్ గా జై భీమ్ రామ్మోహన్ నియామకం



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):స్వేరో నెట్వర్క్ ములుగు జిల్లా అధ్యక్షురాలు వీరబోయిన విజయలక్ష్మి అధ్యక్షతన మంగపేట మండలం రాజుపేట గ్రామానికి చెందిన జై భీమ్ రామ్మోహన్ ను ఈజీ నెంబర్ గా నియమించడం జరిగింది..నియమాకం అనంతరం జై భీమ్ రామ్మోహన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంత గొప్ప బాధ్యతను నాకు అప్పగించిన జిల్లా అధ్యక్షురాలు వీరబోయిన విజయలక్ష్మి వారికి ధన్యవాదాలు ఎంతోమంది పేద విద్యార్థుల జీవితాలను ఉన్నత శిఖరాలకు చేర్చి ఇంకా ఎంతోమంది పేద విద్యార్థుల జీవితాలను ఉజ్వల భవిష్యత్తు అందించాలనే గొప్ప ఆశయం కలిగిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వారు గొప్ప లక్ష్యంతో స్థాపించిన స్వేరో నెట్వర్క్ సంస్థలో నేను నియమాకం కావడం గర్వంగా ఉంది.. స్వేరో నెట్వర్క్ ఈ ములుగు పరిసర ప్రాంతంలో నలు దిశల వ్యాపించే విధంగా నేను పని చేస్తానని తెలియజేస్తున్నాను..

## నృత్య ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు ఘన సన్మానం



సంస్థాన్ నారాయణపురం మే 4 (శుభోదయం న్యూస్): తెలుగు సంస్కృతి సాహితి ఆధ్వర్యంలో హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాజ గాన సభలో నిర్వహించినటువంటి సంస్కృతిక కార్యక్రమంలో నరేష్ డాన్స్ అకాడమీ నుంచి సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందినటువంటి విద్యార్థులు పాల్గొనడం జరిగింది. విద్యార్థులు నృత్య ప్రదర్శన చాలా చక్కగా చేయగా అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ నృత్య ప్రదర్శనలో విద్యార్థులుభోగ వైష్ణవి, సిలువేరు తపస్య, అలిసేరు ఉజ్వల, పొట్ట ప్రేమ్ భార్గవ్, గొల్లూరి శివ సాయి పాల్గొన్నారు.

## శ్రామిక శక్తి అవార్డులు పొందిన
## ఎస్కే బడేసాబ్,రాచకొండ లింగస్వామి
## జనగాం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన సన్మానం



సంస్థాన్ నారాయణపురం మే 4 (శుభోదయం న్యూస్): మేడే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ చైర్మెన్ ఆర్ ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా ఐఎన్టీయుసి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు ఎస్కే బడేసాబ్,యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ లింగస్వామికి శ్రామిక శక్తి అవార్డులు అందుకున్నారు.వారికి సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియచేశారు.అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ముందు భవిష్యత్తులో కూడా కార్మికుల పక్షాన నిలబడి కార్మికుల హక్కుల కోసం పోరాటాలు చేసి కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు కార్మికులకు అందే విధంగా కృషి చేయాలి అని రాబోయే రోజుల్లో ఇంకా ఉన్నత స్థాయిలో అవార్డులు పొందాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య, ఐఎన్టియుసి జిల్లా ఉపాధ్యక్షులు కరంటోతు ప్రజ్ఞా నాయక్,కాంగ్రెస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదగిరి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర లక్ష్మయ్య,గడ్డం మల్లయ్య,మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు,మంచాల దశరథ,గడ్డం అంజయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో
## పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి



సంస్థాన్ నారాయణపురం మే 4 (శుభోదయం న్యూస్): సమస్థాన్ నారాయణపూర%శీ% మండల%శీ% పరిధిలోని మల్లారెడ్డి గూడెం గ్రామంలో నిశ్రీ సూరమాంబ సమేత కంఠ మహేశ్వర నూతన విగ్రహ ప్రతిష్ట మరియు కళ్యాణ మహోత్సవం కార్యక్రమం లో మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పాల్వాయి స్రవంతి, భువనగిరి బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న చిన్న గ్రామాలలో దేవాలయాల నిర్మాణాలతో నిత్యం ధూపదీప నైవేద్యం సమర్పిస్తూ పాడి పంటలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని మొక్కిన కోరికలు మొక్కులు తీర్చి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని. గ్రామీణ దేవత ఆధార దైవంగా మొక్కుతారని తెలిపారు గ్రామ ప్రజలు దైవం పట్ల ఎక్కువగా ఆసక్తి చూపిస్తారని అన్నారు .ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పెద్దపల్లి జిల్లాలో.....
### మండల అధ్యక్షులతో, వివిధ విభాగల అధ్యక్షులతో గూగుల్ రివ్యూ మీటింగ్




రామగుండం, మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్): తేదీ 06.05.2025 రోజున పెద్దపల్లి ఆర్ ఆర్ గార్డెన్ లో ఉదయం 11 :00 గంటలకు పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం ఉంది. ప్రతి ఒక్కరు రావలిసిందిగా కోరుతున్నాను. పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజవర్గం శాసనసభ్యులు గౌరవ ఎం ఎస్ రాజ్ ఠాకూర్. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, మరియు మన ప్రియతమ నాయకులు ఐటీ శాఖ మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వం విప్ అడ్లూరి లక్ష్మణ్, పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పెద్దపెల్లి జిల్లా పరిశీలకులు అంజద్ పాల్గొంటారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల పైన అదే విధంగా తమ తమ మండలం లో గ్రామాలలో అభివృద్ధి విషయంలో మాట్లాడడం జరుగుతుంది.

## బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ
## సోషల్ మీడియా వారియర్స్ ఆధ్వర్యంలో.....
### ఘనంగా పోచారం రిషిక్ రెడ్డి పోచారం రుషాంక్ రెడ్డి గార్ల జన్మదిన వేడుకలు



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారి మనవళ్ళు, మాజీ డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి గారి కుమారులు పోచారం రిషిక్ రెడ్డి పోచారం రుషాంక్ రెడ్డి గార్ల 13 వ జన్మదిన వేడుకలను బాన్సువాడ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## గత ప్రభుత్వం కేవలం కాళేశ్వరంపైనే ఎక్కువ దృష్టి పెట్టింది



హైదరాబాద్: సాగునీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సన్న బియ్యం పంపిణీ, సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ఉత్తమ్ సమీక్ష నిర్వహించారు. మిర్యాలగూడలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో సమావేశం జరిపారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మండలి ఛైర్మన్, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ ఏడాదిలో బడ్జెట్ లో రూ.23 వేల కోట్లు కేటాయించామన్నారు. ఏదో విధంగా ఎస్ఎల్ బిసి ప్రాజెక్టును పూర్తి చేస్తామని అన్నారు. ఆగిపోయిన కందమల్ల ప్రాజెక్టును ప్రారంభిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం కేవలం కాళేశ్వరంపైనే ఎక్కువ దృష్టి పెట్టిందని పేర్కొన్నారు. దక్షిణ తెలంగాణకు చేసిన అన్యాయం స్పష్టంగా కనిపిస్తోందని ధ్వజమెత్తారు. కూలిపోయే కాళేశ్వరంపై రూ.94 వేల కోట్లు ఖర్చు పెట్టారని తెలియజేశారు. ఎస్ఎల్ బిసి, దేవాదుల, ప్రాజెక్టులను పూర్తి చేయలేదని విమర్శించారు. పాలమూరు- రంగారెడ్డి, కల్వకుర్తి ప్రాజెక్టులను, నెట్టెంపాడు, భీమ ప్రాజెక్టులను పట్టించుకోలేదని మండిపడ్డారు. ఉచిత సన్న బియ్యంపై రూ. 13 వేల కోట్లు ఖర్చుచేస్తున్నామని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.


## ప్రభుత్వ భూమిలో అక్రమ మైనింగ్.. 70 శాతం మంది బాధితులు టీడీపీ వాళ్లే





**అమరావతి,:** అక్రమ మైనింగ్ పై మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ హయంలో ఎన్నో గనులపై జరిమానాలు విధించారని తెలిపారు. ఇక, శోభారాణి మైన్ కు రూ. 32 కోట్ల మేర ఫైన్ విధించారు.. మైన్స్ శాఖ అధికారి నాయక్.. విచారణ చేసి ఆ గనిలో 35 వేల టన్నుల తెల్లరాయి ఉందని నివేదికలో తెలిపారు.. 7 నెలల తర్వాత లక్ష 25 వేల టన్నుల తెల్లరాయి ఉందని నివేదికలో రాశారు.. వీటిని తీసుకు వెళ్లేందుకు అనుమతులు ఇవ్వాలని కోరారు.. ఈ తెల్లరాయిని తీసుకెళ్లడానికి పర్మిషన్ ఇవ్వకపోయినా.. ఇచ్చినట్లు ఎమ్మార్వో చెబుతున్నారు.. గని కాల పరిమితి ముగిసిన తర్వాత అవి ప్రభుత్వ అధీనంలోకి వస్తాయి.. కానీ, ఇలాంటి గనులన్నింటినీ స్వాధీనం చేసుకుని అక్రమ మైనింగ్ చేస్తున్నారని మాజీ మంత్రి అనిల్ ఆరోపించారు. ఇక, ప్రభుత్వ భూమిలో అక్రమ మైనింగ్ చేస్తుంటే కేసులు కట్టడం లేదు అని అనిల్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం కూడా టిప్పర్లతో తెల్లరాయిని తీసుకు వెళుతున్నారు.. కూటమి సర్కార్ ప్రకటించిన కొత్త విధానం ప్రకారం గనుల వద్ద ఉన్న తెల్లరాయి నిల్వలను వేలం వేస్తామన్నారు.. ప్రభుత్వం వేలం వేస్తే రూ.500 కోట్ల దాకా ఆదాయం వస్తుంది.. కొన్ని గనులను అమర్ నాథ్ రెడ్డి నిర్వహిస్తున్నారు.. వీటిని పరిశీలించేందుకు ఎవరినీ అనుమతించడం లేదు.. గనుల వద్ద గూండాలను పెట్టారని ఆరోపించారు. అక్రమ మైనింగ్ లో భాగంగా పెద్ద ఎత్తున బ్లాస్టింగ్ చేస్తున్నారు.. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు.. వీటన్నిటికీ ఎంపీ వేమిరెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వేమిరెడ్డి తన అనుచరులను మాట్లాడించకుండా తానే సమాధానం చెప్పాలి.. ఎవరు తెల్ల రాయి తీసినా తనకే అమ్మాలని వేమిరెడ్డి భయపెడుతున్నారని మాజీ మంత్రి అనిల్ చెప్పుకొచ్చారు. కాగా, అక్రమ మైనింగ్ ను స్వయంగా వెళ్లి పరిశీలిస్తాను అని వైసీపీ నేత అనిల్ కుమార్ తెలిపారు. గన్నులన్నింటినీ ప్రారంభించక పోతే యజమానుల తరఫున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. గనుల్లో అక్రమాలు చేస్తున్న ఎంపీ వేమిరెడ్డిపై ఎందుకు కేసు పెట్టకూడదని ప్రశ్నిస్తున్నాను.. తన కంపెనీ కాకపోతే ఆయన ఎందుకు ఆన్సర్ ఇవ్వడం లేదు.. రూ.15 వందల కోట్ల మేర దోపిడీకి పాల్పడ్డారు.. గతంలోనే చెప్పా.. పే బ్యాక్స్ అందరికీ ఉంటాయని.. క్వార్ట్జ డంప్ ను వేలం వేయాలని డిమాండ్ చేస్తున్నా.. ఇలాగే అక్రమంగా మైనింగ్ కొనసాగిస్తే అందరికీ అవకాశం కల్పించాలి.. బడా బాబులకు మాత్రమే అవకాశం ఇవ్వడం మంచిది కాదు.. చేస్తే అందరికీ చేయాలి.. లేకుంటే ఆందోళన చేస్తానన్నారు. గనుల్లో 70 శాతం మంది బాధితులు టీడీపీ వాళ్లే ఉన్నారని అనిల్ కుమార్ యాదవ్ వెల్లడించారు.

## ఎన్నికల డేటాపై డిజిటల్ ఇంటర్‌ఫేస్‌ని డెవలప్ చేసిన ఇసి




న్యూఢిల్లీ : ఓటర్లు, పోల్ అధికారులు, రాజకీయ పార్టీల కోసం ఎన్నికల సంఘం కొత్త డిజిటల్ ఇంటర్‌ఫేస్‌ను అభివృద్ధి చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే 40కి పైగా మొబైల్, మరికొన్ని వెబ్ అప్లికేషన్‌లను అనుసంధానం చేసింది. ఈ డిజిటల్ ఇంటర్‌ఫేస్ ద్వారా ఎన్నికలకు సంబంధించిన అన్ని కార్యకలాపాలకు ఇసిఐనెట్ ద్వారా తెలుసుకునే అవకాశం ఉందని పోల్ ప్యానెల్ ఆదివారం తెలిపింది. ఈ కొత్త ఫ్లాట్‌ఫారమ్ ద్వారా వినియోగదారులపై ఒత్తిడి తగ్గుతుందని పోల్ ప్యానెల్ వెల్లడించింది. బహుళ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవడం, క్రాస్ చెక్ చేయడం, వివిధ రకాల లాగిన్‌లను గుర్తుంచుకోవడం వంటివి వినియోగదారులపై పడే భారాన్ని ఈ కొత్త ప్లాట్‌ఫామ్ తగ్గిస్తుంది. ఇటీవల జరిగిన ప్రధాన ఎన్నికల అధికారుల సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఈ ప్లాట్‌ఫామ్‌ను ప్రతిపాదించారు. ఆయన ప్రతిపాదన మేరకు ఈ కొత్త ప్లాట్‌ఫామ్‌ను ఎన్నికల సంఘం అభివృద్ధి చేసింది. ఎన్నికల డేటాను వినియోగదారుల డెస్క్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్‌లకు యాక్సెస్ చేయడానికి వీలు కల్పిస్తుంది. ఈ డేటాను ఎన్నికల సంఘం అధికారి మాత్రమే నమోదు చేస్తారు.


## గాజాలో దాడుల కంటే.. ఆకలిక తట్టుకోలేక చనిపోతున్నవారే ఎక్కువ



గాజా : గాజాపై ఇజ్రాయిల్ సైన్యం వరుస దాడులకు పాల్పడుతూనే ఉంది. ఈ దాడుల వల్ల ఇప్పటికే వేలాది మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. తాజాగా ఇజ్రాయిల్ సైన్యం జరిపిన దాడుల వల్ల 40 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. 125 మంది గాయాలపాలయ్యారని గాజా ఆరోగ్య మంత్రిత్వశాఖ తెలిపింది. కాగా, ఇజ్రాయిల్ సైన్యం దాడుల వల్ల మరణించినవారు కొందరైతే.. ఆకలికి తట్టుకోలేక మరెంతో మంది చనిపోతున్నారని మీడియా వెల్లడించింది. ప్రస్తుతం దాదాపు ఐదు సంవత్సరాలలోపు చిన్నారులు సుమారు 3,500 మంది చిన్నారులు మృత్యువుకు చేరువలో ఉన్నారు. మరోవైపు ఆహార సరఫరాని ఇజ్రాయిల్ సైన్యం అడ్డుకోవడం వల్ల 290,000ల మంది చనిపోవడానికి సిద్దంగా ఉన్నారని గాజా మీడియా తెలిపింది.

# సైబర్‌కాండ్రియా.. నెట్ వైద్యం

### వైద్యుడు వద్దు, నెట్టే ముద్దు
### సమస్య గోరంత, నెట్ చూపేది కొండంత
### ఆన్‌లైన్‌లో వెతకడం, ఆందోళన పడటం
### పిల్లలూ, యువతలోనే ఎక్కువ
### విజ్ఞత, విజ్ఞానమే ప్రధానం



అన్నింటినీ గూగుల్‌లో వెతకడం అలవాటైపోయిన చాలామంది.. అనారోగ్య సమస్యలకు వైద్యం, మందులను కూడా నెట్‌లోనే వెతికేస్తున్నారు. అంతటితో ఆగకుండా.. దాని గురించి లోతుగా చదివి, తమకు ఏదో పెద్ద జబ్బే వచ్చిందని తెగ ఆందోళన పడిపోతున్నారు. వెతికింది జబ్బో కాదో తెలీదు గానీ.. ఇలా అనవసరంగా వెతకడం మాత్రం పెద్ద జబ్బే. దీనిపేరు సైబర్‌కాండ్రియా లేదా కంప్యూకాండ్రియా. ఇదో విచిత్రమైన వ్యాధి. పిల్లలు, యువతలో ఇప్పుడిది ఎక్కువైపోయింది. పత్రికలూ లేదా మేగజైన్లలోనూ ఆరోగ్య సమాచారాన్ని చదువుతూ ఆందోళన చెందడాన్ని 'హైపోకాండ్రియా'గా చెబితే.. ఇప్పుడు ఇలా ఇంటర్‌నెట్‌లో చదువుతూ ఆందోళన చెందడాన్ని 'సైబర్' కాండ్రియాగా పేర్కొంటున్నారు. ఈ సమస్య ఉన్నవారు.. తమ ఆరోగ్య సమస్యల గురించి సమాచారాన్ని ఆన్‌లైన్‌లో వెతికి.. బాగా లోతుగా చదివి, తమకు ఏదో పెద్ద జబ్బే వచ్చిందని భ్రమ పడుతుంటారు. ఉదాహరణకు ఓ వ్యక్తికి మామూలుగా తలనొప్పి వచ్చిందనుకోండి. ఆన్‌లైన్‌లో వెతికేటప్పుడు దొరికిన సమాచారంలో దాన్ని 'బ్రెయిన్ ట్యూమర్' తాలూకు ఓ మ్యానిఫెస్టేషన్‌గా చదివాక.. తనకూ బ్రెయిన్ ట్యూమర్ లేదా బ్రెయిన్ క్యాన్సర్ ఉందేమోని అనవసరంగా అపోహపడటం, ఆ భయాలతో ఆందోళనపడటం చేస్తుంటారు. ఇలా తమకున్న గోరంత సమస్యను కొండంత చేసుకుంటారు. వైద్యపరిశోధకులైన డాక్టర్ రయెన్ వైట్, డాక్టర్ ఎరిక్ హార్విట్జ్ 2009లో నిర్వహించిన ఓ అధ్యయనంలో.. ఇలా వెతికేవారు కేవలం మామూలు లక్షణాలకే పరిమితం కాకుండా.. అరుదైన, తీవ్రమైన వ్యాధుల తాలూకు పేజీలనూ ఎక్కువగా క్లిక్ చేసినట్టు తేలింది. వీరిలో స్వల్ప లక్షణాలున్నా పెద్ద వ్యాధి ఉందేమో అని ఆందోళన చెందడం సర్వసాధారణమైందని ఆ అధ్యయనవేత్తలు వెల్లడించారు. సెర్చ్ ఇంజిన్ ల లాగ్స్‌ను ఉపయోగించి, 515 మందిపై వీరు ఈ సర్వే నిర్వహించారు.

### పెద్దలూ అతీతులు కారు...

సైబర్ కాండ్రియాకు పెద్దలూ అతీతులు కాదు. ఉదాహరణకు ఓ కొత్త బ్రాండ్ వాషింగ్ పౌడర్ వాడాక ఒంటి మీద అలర్జీ వచ్చినప్పుడు ఇంటర్నెట్‌లో వెదుకుతారు. ఆ లక్షణాలను బట్టి అది లూపస్ లేదా లైమ్ వ్యాధి అని చెబితే దాని గురించి మరింత భయపడతారు. అవసరం లేని పరీక్షలు చేయించడంతో పాటు అవసరం లేని మందులూ వాడతారు. ఇది వారి మానసిక, శారీరక ఆరోగ్యం, వ్యాధి నిరోధక శక్తి మీదా దుష్ప్రభావం చూపవచ్చు. ఆరోగ్య భయం ఎక్కువగా ఉన్నవారు ఇంటర్నెట్‌లో ఆరోగ్య సమాచారం కోసం మరింత ఎక్కువ వెతుకుతారు. ఆ తర్వాత అది వారిలో మరింత ఆందోళనకు దారితీస్తుంది. ఇలా ఇదొక విష వలయంలా కొనసాగుతూ ఉంటుంది.

### కొంత మంచి సమాచారమూ..

ఇంటర్‌నెట్‌లో దొరికే ప్రతి విషయమూ చెడ్డది కాదు. మయో క్లినిక్, కిడ్స్ హెల్త్, నేషనల్ ఇన్స్ స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ (ఎన్ఐహెచ్) వంటి వెబ్‌సైట్లు అందరికీ అర్థమయ్యే రీతిలో నమ్మదగిన ఆరోగ్య సమాచారాన్ని అందిస్తున్నాయి. అవి మంచి వెబ్‌సైట్లే అయినా అందులోని విషయాన్ని చదివి తప్పుగా అర్థం చేసుకుంటే అదీ ప్రమాదమే. అందుకే ప్రతి అనారోగ్య సమస్య గురించీ ఆన్ లైన్లో ఎక్కువసేపు వెతకడం తగ్గించాలి. అది త్వరగా తగ్గకపోతే ముందుగా తమ పెద్దవారికి చెప్పడం లేదా మంచి డాక్టర్ని సంప్రదించాలి. సైబర్‌కాండ్రియా.. ఇప్పుడు కొత్త జనరేషన్‌లో కనిపిస్తున్న సమస్య. చేతిలో ఉన్న స్మార్ట్‌ఫోన్‌తో మనకు ఎంతైనా సమాచారం అందుబాటులో ఉండవచ్చు. కానీ దాన్ని విజ్ఞతతో ఉపయోగించుకోవడం తెలియనప్పుడు ఎదురయ్యే సమస్య ఇది. ఆ విజ్ఞత నేర్పడం తల్లిదండ్రుల బాధ్యత అని గుర్తెరగాలి.

### వైద్యులపైనా నమ్మకం పోవచ్చు!

సైబర్ కాండ్రియా వల్ల జరిగే మరో ప్రధాన నష్టం ఏంటంటే.. ఇలా ఇంటర్‌నెట్‌లో వెదకడమన్నది వైద్యులపై ఉన్న నమ్మకాన్ని కూడా దెబ్బతీయవచ్చు. ఆన్ లైన్ లో చదివిన దానికి డాక్టర్ చెప్పిన అంశాలు భిన్నంగా ఉంటే, వైద్యుని మాటనూ నమ్మకపోవచ్చు, డాక్టర్‌ను అనుమానించవచ్చు. కొంతమంది డాక్టర్ దగ్గరకు వెళ్లకుండానే "నేనే నిర్ధారణ (సెల్ఫ్ డయాగ్నోస్) చేసుకున్నా" అనేలా ప్రవర్తిస్తుంటారు. ఇది మరింత ప్రమాదకరం. దీనివల్ల ఏమాత్రం ముప్పు కలిగించని ఓ చిన్న సమస్యను పెద్దదిగా భావించడం, పెద్ద సమస్యను చిన్నదిగా భావించడం జరగవచ్చు. నిజానికి ఓ వ్యక్తి తాలూకు పూర్తి వైద్య చరిత్ర (మెడికల్ హిస్టరీ) ఇంటర్‌నెట్‌కు తెలియదు. అలా అది చిన్న జలుబు నుండి క్యాన్సర్ వరకు అన్నింటికీ.. అందరికీ ఒకే రకమైన పరిష్కారాలు చూపిస్తుంది.

### పిల్లలు, యువతలోనే ఎక్కువ


సైబర్‌కాండ్రియా సమస్యకు లోనవుతున్న వారిలో ముఖ్యంగా టీనేజ్ పిల్లలతో పాటు కౌమార యువత (అడాలసెంట్ యూత్) ఎక్కువగా ఉంటున్నారు. తమ సమస్యను బయటకు చెప్పుకోలేనప్పుడు వారు ఇంటర్‌నెట్‌నే ఆశ్రయిస్తున్నారు. పైగా తమకు ఉండే ఉత్సుకతకు తోడుగా ఆ వయసు పిల్లల్లో సహజంగా టెక్నాలజీ వాడకంలో ఉన్న నైపుణ్యాలు వారిని ఇంటర్‌నెట్ వైపునకు మళ్లేలా చేస్తున్నాయి. అయితే అక్కడ లభ్యమయ్యే సమాచారాన్ని ఏమేరకు తీసుకోవాలన్న విజ్ఞతగానీ, విజ్ఞానంగానీ ఆ వయసులో ఉండకపోవడమే వారిని అపార్థాలూ, అపోహల వైపునకు నెడుతోంది. ఉదాహరణకు, స్కూల్ ముగిసేసరికి తాను అలసిపోతుండటాన్ని ప్రస్తావిస్తూ ఓ బాలిక.. అదే విషయాన్ని గూగుల్‌ను అడిగింది. నిజానికి అది మామూలు అలసట మాత్రమే. కానీ గూగుల్ తన సమాచారంలో "ల్యూకేమియా లేదా గుండె సమస్యల వల్ల ఇలా జరగవచ్చు" అనే సమాధానం ఇచ్చింది. దాంతో ఆమె చాలా ఆందోళనకు లోనైంది. నిజానికి ఆమె అలసటకు మరెన్నో మామూలు కారణాలు ఉండవచ్చు. ఉదాహరణకు తగిన నిద్ర లేకపోవడం లేదా మొబైల్ ఎక్కువ సేపు చూడటం వంటివి. కానీ గూగుల్ సమాధానంతో ఆమెలో కొత్తగా గుండె వేగంగా కొట్టుకోవడం, నిద్రలేమి వంటి ఇతర లక్షణాలు కనిపించవచ్చు. వాటి గురించి మళ్లీ వెదికినప్పుడు దొరికే సమాధానాలు ఆ చిన్నారి లేత మెదడును మరింత గందరగోళానికి గురిచేసే ప్రమాదం ఉంది.

### మిడిమిడి జ్ఞానంతో వీడియోలు

ఇటీవలి కాలంలో ఆరోగ్య సమాచారాలకు మంచి వ్యూవర్‌షిప్ ఉండటంతో వీడియోలు, రీల్స్ తయారు చేసే కొందరు రేటింగ్ కోసం తమ మిడిమిడి జ్ఞానంతో ఆందోళన పెంచే అభూత కల్పనలనూ వైరల్ చేస్తుండటంతో 'సైబర్‌కాండ్రియా'కు లోనయ్యేవారి సంఖ్య పెరుగుతోంది.

# ఐఫోన్ భారత్‌లో తయారీ.. అమెరికాలో అమ్మాలి

### మెజార్టీ ఫోన్ల తయారీ ఇక మన దేశంలోనే
### వెల్లడించిన యాపిల్ సీఈఓ టిమ్ కుక్
### 2026 నాటికి అగ్ర రాజ్యానికి 6 కోట్ల యూనిట్లు
### భారత్‌లో ఐఫోన్ల తయారీ సామర్థ్యం పెంపు
### చైనాపై ఆధారపడడం తగ్గించేందుకే నిర్ణయం
### టాటా కొత్త ప్లాంటులో ప్రారంభమైన ఉత్పత్తి
### కొద్ది రోజుల్లో ఫాక్స్‌కాన్ నూతన ప్లాంటులోనూ



ఈ ఏడాది జూన్ త్రైమాసికంలో అమెరికాలో విక్రయించే మెజార్టీ ఐఫోన్లు భారత్‌లో తయారైనవే ఉంటాయని యాపిల్ సీఈఓ టిమ్ కుక్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అమెరికాలో అమ్మేవి కాకుండా ఇతర దేశాల్లో విక్రయించే ఉత్పత్తులు మాత్రమే అత్యధికంగా చైనాలో తయారవుతాయని స్పష్టం చేశారు. టిమ్ కుక్ నిర్ణయం వెనక కారణాలేంటి? భారీ టారిఫ్‌ల కారణంగా యాపిల్ కంపెనీ నెమ్మదిగా చైనాతో తెగతెంపులు చేసుకుంటోందా? ఈ నిర్ణయంతో మనదేశానికి లాభమేంటి?

### దిద్దుబాటలో కంపెనీ..

ప్రపంచవ్యాప్తంగా ఐఫోన్ల ఉత్పత్తిలో చైనా వాటా ఏకంగా 75% పైగా ఉంది. ఈ అంశమే ఇప్పుడు యాపిల్‌కు కష్టాలను తెచ్చిపెట్టింది. యూఎస్-చైనా వాణిజ్య యుద్ధం తారాస్థాయికి చేరడమే ఇందుకు కారణం. చైనా నుంచి యూఎస్‌కు దిగుమతయ్యే వస్తువులపై ట్రంప్ సర్కార్ భారీగా 145% సుంకాలు విధించడం.. ఆ తరువాత ప్రతీకార సుంకాల నుంచి స్మార్ట్‌ఫోన్స్‌ను మినహాయించడంతో వీటిపై టారిఫ్ కాస్తా 20%కి వచ్చి చేరింది. టారిఫ్‌ల విషయంలో ప్రస్తుతానికి ఉపశమనం ఉన్నా.. తయారీపై సింహభాగం ఒక దేశంపై ఆధారపడడం ఏమాత్రం శ్రేయస్కరం కాదన్న వాస్తవం యాపిల్‌కు అర్థం అయినట్టుంది. అందుకే చైనాలో తయారీ తగ్గించి భారత్‌పై ఫోకస్ చేసింది. యూఎస్ మార్కెట్‌కు పూర్తిగా భారత్ నుంచే ఐఫోన్లను సరఫరా చేయాలని నిర్ణయించింది. జనవరి-మార్చి కాలంలో రూ.48,000 కోట్ల విలువైన మేడిన్‌ఇండియా ఐఫోన్స్ యూఎస్‌కు ఎగుమతి అయ్యాయి. అంత క్రితం ఏడాది ఇదే కాలంలో ఎగుమతైన ఫోన్ల విలువ రూ.28,500 కోట్లు. మొత్తం ఐఫోన్స్ తయారీలో గత ఏడాది భారత్ వాటా 20% ఉంది. 2025లో ఇది 25-30 శాతానికి చేరే అవకాశం ఉంది.

### రెండు కొత్త ప్లాంట్లు..

యూఎస్ మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని చైనాకు ప్రత్యామ్నాయ తయారీ స్థావరంగా భారత్‌ను తీర్చిదిద్దే పనిలో యాపిల్ నిమగ్నమైంది. ఈ నిర్ణయం భారత్‌కు లాభించే విషయమే. ఈ క్రమంలో యాపిల్ ఉత్పత్తులను తయారు చేస్తున్న భాగస్వామ్య కంపెనీలూ తమ సామర్థ్యాన్ని విస్తరిస్తున్నాయి. తమిళనాడులోని హొసూర్ వద్ద ఉన్న టాటా ఎలక్ట్రానిక్స్ కొత్త ప్లాంట్‌లో ఐఫోన్ల తయారీ ఇటీవలే ప్రారంభం అయింది. కర్ణాటకలోని బెంగళూరు వద్ద రూ.22,139 కోట్లతో ఫాక్స్‌కాన్‌నిర్మిస్తున్న కేంద్రంలో కొద్ది రోజుల్లో తొలి దశ ఉత్పత్తి మొదలు కానుంది.

### ఐఫోన్స్ ముచ్చట్లు..

2024లో ప్రపంచవ్యాప్తంగా 23.2 కోట్ల ఐఫోన్ల అమ్మకాలు 2024లో దేశంలో ఐఫోన్ల విక్రయాల్లో 35% వృద్ధి. 1.2 కోట్ల ఐఫోన్ల అమ్మకాలు. భారత స్మార్ట్‌ఫోన్ల మార్కెట్లో అమ్మకాల విలువ పరంగా అగ్రస్థానంలో ఐఫోన్. 2024-25లో భారత్ నుంచి రూ.1,50,000 కోట్ల విలువైన ఐఫోన్లు ఎగుమతి. 2023-24లో ఇది రూ.85,000 కోట్లు. గత ఆర్థిక సంవత్సరంలో దేశంలో 4.3 కోట్ల యూనిట్ల యాపిల్ ఫోన్లు తయారయ్యాయి.

### వాటా రెండింతలకు..

దేశంలో 2017 నుంచి ఐఫోన్ల అసెంబ్లింగ్ మొదలైంది. 2026 చివరినాటికి భారత్‌లో ఏటా 7-8 కోట్ల ఐఫోన్లు ఉత్పత్తి కానున్నాయని నివేదికలు చెబుతున్నాయి. అలాగే ఒక్క యూఎస్ కోసమే 6 కోట్ల యూనిట్లను భారత్ నుంచి దిగుమతి చేసుకోవాలని కంపెనీ నిర్ణయించినట్లు సమాచారం. గత ఆర్థిక సంవత్సరంలో దేశంలో 4.3 కోట్ల యాపిల్ ఫోన్లు తయారయ్యాయి. వీటి విలువ రూ.1,87,000 కోట్లు. ఇందులో 80% ఎగుమతులు. ప్రపంచవ్యాప్తంగా ఐఫోన్ల తయారీలో భారత్ వాటా 18 నెలల్లో రెండింతలకు చేరుతుందన్న అంచనాలు ఉన్నాయి. కాగా, ఐఫోన్స్‌ను తయారు చేయడానికి చైనా నుండి కీలక యంత్రాలను దిగుమతి చేసుకోవడానికి అనుమతిలో పెరుగుతున్న జాప్యం ఐఫోన్ 17 విడుదలను మాత్రమే కాకుండా.. దేశం నుండి ఫోన్ల ఉత్పత్తిని రెట్టింపు చేయాలనే కంపెనీ ప్రణాళికను కూడా ప్రభావితం చేసే అవకాశం ఉంది.

### యాప్ స్టోర్ సైతం..

ఎలక్ట్రానిక్స్ తయారీలో ప్రపంచంలో అతిపెద్దదైన యాపిల్ కంపెనీకి భారత్‌లో ఐఓఎస్ యాప్ వ్యవస్థ 2024లో రూ.44,447 కోట్ల ఆదాయం సమకూర్చింది. యాపిల్‌కు గత ఏడాది అన్ని విభాగాల్లో కలిపి భారత్ సుమారు రూ.2.3 లక్షల కోట్ల ఆదాయాన్ని అందించినట్టు తెలుస్తోంది. భారత్‌లో డెవలపర్లకు అద్భుత అవకాశాలు ఉన్నాయని యాపిల్ సీఈవో టిమ్ కుక్ గతంలో అన్నారు. ప్రతి వారం సగటున 2.2 కోట్ల మంది ఇండియా యాప్ స్టోర్‌ను వినియోగిస్తున్నారు. 2024లో యాప్ డౌన్‌లోడ్స్ 110 కోట్లకుపైమాటే.

# తెగుతున్న బంధాలు



మెదడు పనిచేసే స్థాయి పెరుగుతోంది. హృదయం స్పందించే స్థాయి తరుగుతోంది. సౌకర్యాలు పెరుగుతున్నాయి. సాంగత్యాలు తగ్గుతున్నాయి. కొత్త కొత్త వస్తువుల ఆవిష్కరణ. మనస్సు విప్పుకోవటం తిరస్కరణ. ఆధునికత ఆకాశన్నంటుతోంటే, అనుబంధాలు అడుగంటి పోతున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలు.. అనారోగ్యాల దేహాలు. ఆస్తుల విలువలు పెరిగాయి. సంబంధాల మధ్య విలువలు తరిగాయి. వీటికి కారణాలను రెండు వందలయేండ్ల క్రితమే జన్మించిన మహామేధావి మార్క్స్ వివరించాడు. మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలేనని. ప్రతి చోటా అది సత్యమని రుజువవుతూనే ఉంది. కానీ ఆ రకమైన సంబంధాల నుండి బయటపడే ప్రయత్నం, తపన సరిగా జరగడమే లేదు. ఇంకా అనేక భ్రమలలో కొనసాగడమే దీనికి కారణం. ఆపదో, విపత్తో, దుర్మార్గమో జరిగినప్పుడు మాత్రమే ఏమిటీ దారుణమని విస్మయపడతాం. తర్వాత మరచిపోతాం. కానీ ఎలాంటి అమానవీయ సంబంధాలలోకి మనం నెట్టబడుతున్నామో ఆలోచించం. ఇదిగో ఈ చిన్న సంఘటన. మన పిల్లలలో ఎలాంటి భావనలు పాదుకొల్పుతున్నామో అవగాహన చేయిస్తుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలో ఓ ప్రభుత్వ పాఠశాలలో నాలుగో తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా ఆంగ్ల ప్రశ్నాపత్రంలో 'అమ్మకు నచ్చేవి.. నచ్చని వాటి గురించి రాయమని ఒక ప్రశ్న ఇచ్చారు. దానికి ఆ విద్యార్థిని 'అమ్మకు నచ్చనిది - నాయనమ్మ, తాతయ్య' అని రాయడం జరిగింది. ఎంత స్పష్టంగా ఆ చిన్నారి రాసింది! వృద్ధాప్యంలో తల్లిదండ్రులు, అత్తమామలు ఎంతో భారంగా మారారని, వారి పట్ల ప్రేమ ఎలా ఉన్నదో ఆ విద్యార్థిని ద్వారా అర్థమవుతుంది. మానవ సంబంధాల్లో వచ్చిన మార్పు తెలిపేందుకు ఈ ఒక్క సమాధానం చాలదూ! ఎప్పటి నుంచో మానవ సంబంధాలలో మార్పు వచ్చినప్పటికీ, వ్యక్తం చేయటం, అంత దుర్మార్గంగా ఆచరించడటం తప్పనే భావన ఒకటి ఉండేది. ఇప్పుడలాంటిదేమీ లేదు. కనిపెంచిన తల్లిదండ్రులను సైతం, చూడలేక గెంటివేయటం, చంపివేయడమూ మనం చూస్తున్నాం. జీవితాంతమూ కలిసి ఉంటామని ప్రమాణాలు చేసిన వివాహ సంబంధాలూ తెంచేసుకోటమే కాదు, చంపేసుకోవటమూ చాలా తేలిక వ్యవహారంగా మారిపోయింది. భార్యలను చంపుతున్న భర్తలు, భర్తలనుచంపుతున్న భార్యలు. ఈ మధ్య నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ వివాహిత థ్రిల్లర్ సినిమాను తలపించేలా భర్తను ప్రియుడి చేత చంపించి ఆ తర్వాత భర్తపై రసాయనికదాడి జరిగిందని తానే ఫిర్యాదుచేసింది. మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో ఓ మహిళ తన ప్రియుడితో కలసి భర్తను హత్య చేయించింది. చిత్తూరు జిల్లా పుత్తూరులో కిరాయి హంతకులతో ఓ వైద్యుడు భార్యను హత్య చేయించాడు. భార్యను చంపడానికి సుపారీ ఇస్తాడొకడు. మత్తు మందిచ్చి గొంతు నులుముతాడొకడు. భర్తను చంపడానికి ప్రియుడితో పథకం వేస్తుందొకరు. ఇలా రోజురోజుకు ఈ మానవ సంబంధాల విధ్వంస చిత్రాలు మన కళ్లెదుట కనిపిస్తూనే ఉన్నాయి. మానవ విలువలు, సామాజిక కట్టుబాట్ల కంటే, శారీరక సుఖాలకు సౌకర్యాలకు ప్రాధాన్యం పెరిగింది. విలాసవంతమైన జీవనం, డబ్బు, ఖరీదైన వస్తువులపట్ల మోజు, అధికారం, ఇతర ప్రయోజనాలే ప్రధానమైపోయాయి. దానికి తోడు సినిమాలు, సీరియళ్లు, సెల్‌ఫోన్లు, మీడియా ప్రభావాలు విపరీతంగా పెరిగాయి. ఆధునిక జీవనశైలి భ్రమల్లోపడి కొట్టుకుపోతున్నారు. కుటుంబాల్లో పర్యవేక్షణ తగ్గడం, సభ్యుల మధ్య సంభాషణలూ కొరవడటం ఆరోగ్య సమస్యలూ కొన్ని కారణాలు. ప్రధానంగా ఆర్థికపరమైన అంశాలే అధిక ప్రభావంగా పనిచేస్తున్నాయి. మనుషుల మధ్య సంబంధాలు వస్తు, సౌకర్యాల బంధాలుగా మారిపోయాయి. ఒక వస్తువును వాడుకొని వొదిలేసే, విసిరేసే పద్ధతిలోనే మనుషులనూ వాడుకొని వొదిలేయటం, లేదా చంపేయటం వరకూ వచ్చేసింది. మన విద్యా వ్యవస్థ కూడా యువతను ఆర్థిక కార్యకలాపాల ప్రాధాన్యంలోకే నెడుతున్నది. ఆదాయాల లేమి, అవకాశాల కొరత కూడా మనుషుల్ని వొత్తిడిలోకి నెట్టి, మానసిక అనారోగ్యానికి గురిచేస్తున్నది. అందుకే కవయిత్రి జరీనాబేగం ఇలా అంటారు. "ఒక సంబంధం, ఇష్టాఇష్టాలకు మధ్య కాదు, ప్రణాళికలకు %-% పథకాలకు మధ్య / ఒక ఒప్పందం బంధాలకి, బంధుత్వాలకి మధ్య కాదు. అవకాశాలకు, అవసరాలకూ మధ్య / ఒక సమైక్యతా భావం %-% కుటుంబానికీ కుటుంబానికీ మధ్య కాదు. డబ్బుకూ హోదాకు మధ్య. / ఒక అవగాహన %-% మనిషికీ మనిషికీ మధ్య కాదు. ఆస్తులకూ అంతస్తులకు మధ్య. / అసలు విలువలు జీవితం నుండి వేరయి, జీవన ప్రమాణాలకే పరిమితమైనపుడు, ఆర్ద్రత కూడా హృదయాన్ని విడిచి, ఆ మనిషిని శుష్క ఎడారిగా మిగులుస్తుంది". మానవ విలువలు కోల్పోయి, మనిషి మనిషి కాకుండా పోయాక, ఎన్ని సమకూరినా ఏం లాభం! ఈ తిరోగమన సమాజాన్ని మార్చడమే మన ముందున్న కర్తవ్యం.




## వచ్చే వారం నుంచి ఓపెన్ అవ్వనున్న

# ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఐపీఓ...

ఇది ఎంత లిస్టింగ్ గెయిన్స్ ని అందించే ఛాన్స్ ఉందంటే.. ఆర్గానిక్, ఇన్ ఆర్గానిక్ మార్గాల ద్వారా ప్రాజెక్ట్స్ ని చేపట్టడంపై దృష్టి సారించే ఎన్టీపీసీ లిమిటెడ్ కి చెందిన రెన్యువబుల్ ఎనర్జీ కంపెనీ అయిన ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఐపీఓ వచ్చే వారం నుంచి ఓపెన్ అవ్వనుంది.వచ్చే వారం నుంచి ఓపెన్ అవ్వనున్న ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఐపీఓ...ఇది ఎంత లిస్టింగ్ గెయిన్స్ ని అందించే ఛాన్స్ ఉందంటే..వచ్చే వారం నుంచి ఓపెన్ అవ్వనున్న ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఐపీఓ...ఇది ఎంత లిస్టింగ్ గెయిన్స్ ని అందించే ఛాన్స్ ఉందంటే..ఐపీఓ (ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్) లలో ఇన్వెస్ట్ చేసి మంచి లిస్టింగ్ గెయిన్స్ పొందాలని భావించే స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ల కోసం వచ్చే వారం నుంచి మరొక కొత్త మెయిన్ బోర్డు ఐపీఓ ఓపెన్ అవ్వనుంది. ఆర్గానిక్, ఇన్ ఆర్గానిక్ మార్గాల ద్వారా ప్రాజెక్ట్స్ ని చేపట్టడంపై దృష్టి సారించే ప్రముఖ కంపెనీ అయిన ఎన్టీపీసీ లిమిటెడ్ కి చెందిన రెన్యువబుల్ ఎనర్జీ కంపెనీ అయిన ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ కి సంబంధించిన ఐపీఓ నవంబర్ 19, 2024 నుంచి సబ్ స్క్రిప్షన్ కోసం ఓపెన్ అవ్వనుంది. ఇక ఈ కొత్త ఐపీఓ నవంబర్ 19 నుంచి ఓపెన్ అయ్యి నవంబర్ 22 వరకు అందుబాటులో ఉండనుంది.స్టాక్స్‌లో లాభాలు పొందడం ఎలా?? ఈ కోర్సుతో ఆ రహస్యం తెలుసుకోండిఈ ఐపీఓ ద్వారా కంపెనీ మొత్తం రూ. 10,000 కోట్లను సమీకరించాలని భావిస్తుంది. ఐపీవో ప్రైస్ బ్యాండ్ ను ఒక్కో ఈక్విటీ షేరుకు రూ. 102 నుంచి రూ. 108 లుగా కంపెనీ నిర్ణయించింది. ఇక ఈ ఐపీఓలో పాల్గొనాలనుకునే పెట్టుబడిదారులు కనీసం 138 షేర్లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది, అనగా రూ. 14,904 పెట్టుబడి పెట్టాల్సి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోండి. ఈ కంపెనీ షేర్లు నవంబర్ 27న ప్రముఖ స్టాక్ ఎక్స్ఛేంజీలు అయిన ఎన్ఎస్ఈ, బీఎస్ఈలలో లిస్ట్ కానున్నాయి.ఈ ఐపీవో ద్వారా కంపెనీ ఫ్రెష్ ఇష్యూ కింద రూ. 10 ఫేస్ వ్యాల్యూ కలిగిన 92,59,25,926 ఈక్విటీ షేర్లను విక్రయించి రూ. 10,000 కోట్లని పొందాలని భావిస్తుంది. ఇక ఈ ఐపీఓ ద్వారా వచ్చిన ఆదాయాన్ని కంపెనీకి చెందిన అనుబంధ సంస్థ అయిన ఎన్టీపీసీ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ లో పెట్టుబడులు పెట్టడం కోసం, అలాగే ఇప్పటికే ఉన్న రుణాలను పూర్తిగా లేదా పాక్షికంగా చెల్లించడం కోసం, అదేవిధంగా సాధారణ కార్పొరేట్ అవసరాల కంపెనీ వినియోగించనుంది.ఈ ఐపీఓకి కేఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ రిజిస్ట్రార్ గా వ్యవహరించనుండగా, ఐడీబీఐ క్యాపిటల్ మార్కెట్ సర్వీసెస్ లిమిటెడ్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ లిమిటెడ్, హెచ్డీఎఫ్సీ బ్యాంకు లిమిటెడ్, నువామా వెల్త్ మ్యానేజ్మెంట్ లిమిటెడ్ ఈ ఐపీఓ బుక్ రన్నింగ్ లీడ్ మ్యానేజర్స్ గా వ్యవహరించనున్నాయి. ఈ ఐపీఓలో క్యూఐబీలకు 75 శాతం వాటాను, అలాగే రిటైల్ ఇన్వెస్టర్లకు 10 శాతం వాటాను, అదేవిధంగా ఎన్ఐఐలకు 15 శాతం వాటాను కంపెనీ కేటాయించింది.మంచి లిస్టింగ్ గెయిన్స్ అందించే ఐపీఓ కోసం చూస్తున్నారా? అయితే దీనిపై ఒక లుక్కేయండి..మరో 2 రోజుల్లో ఓపెన్ అవ్వనున్న ప్రముఖ హెల్త్ ఇన్సూరెన్సు కంపెనీ ఐపీఓ.. ఈరోజు గ్రే మార్కెట్ ప్రీమియం ఎంతంటే.. ?వచ్చే వారం నుంచి ఓపెన్ అవ్వనున్న టెక్స్టైల్ ఐపీఓ.. దీని గ్రే మార్కెట్ ప్రీమియం ఎంతంటే..ఇక ఈ ఐపీఓకి సంబంధించిన డేట్స్ ను ఒకసారి పరిశీలిస్తే, నవంబర్ 25 న షేర్లు ఎలాట్మెంట్ జరగనుండగా, నవంబర్ 26 న ఎలాట్మెంట్ వచ్చిన వారి డీమ్యాట్ అకౌంట్ లో షేర్లను క్రెడిట్ చేస్తారు, ఇక నవంబర్ 27 షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజ్ అయిన ఎన్ఎస్ఈ, బీఎస్ఈలలో లిస్ట్ అవ్వనున్నాయి. ఇక ఈ రోజు ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఐపీఓకి సంబంధించిన గ్రే మార్కెట్ ప్రీమియం (జీఎంపీ) రూ. 9 లుగా ఉంది. దీని అర్థం ఒకవేళ మీకు ఈ ఐపీఓలో ఎలాట్మెంట్ వచ్చినట్లైతే, మీరు 8 శాతం లిస్టింగ్ గెయిన్స్ ని పొందే అవకాశం ఉంటుంది.


# దిగొస్తున్న బంగారం, వెండి ధరలు

**వరుసగా 5వ రోజు కూడా భారీగా తగ్గిన బంగారం ధర..**



13 నవంబర్ 2024 తేదీ నాడు ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణలో 22, 24 క్యారెట్ల బంగారంతో పాటు వెండి ధరల వివరాలను మీకోసం కింద తెలియ చేయడం జరిగింది.ఈరోజు (13-11-2024) హైదరాబాద్ లో ఒక గ్రాము 22 క్యారెట్ల బంగారం ధర (%+శీశ్రీ౯ూతీఅఎవ ౯శీఖఎ%) రూ. 7045 గాను, 8 గ్రాముల బంగారం ధర రూ. 56,360 గా ఉంది. అలాగే 10 గ్రాముల (తులం) బంగారం ధర రూ. 70,450 గా ఉంది, ఇక నిన్నటి ధరలతో పోల్చితే ఈ రోజు 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 400 తగ్గింది.స్టాక్స్‌లో లాభాలు పొందడం ఎలా?? ఈ కోర్సుతో ఆ రహస్యం తెలుసుకోండిఇక 24 క్యారెట్ల బంగారం విషయానికి వస్తే, ఒక గ్రాము ధర రూ. 7685 గాను, 8 గ్రాముల ధర రూ. 61,480 గాను, అలాగే 10 గ్రాముల ధర రూ. 76,850 గా ఉంది, ఇక నిన్నటి ధరలతో పోల్చితే ఈ రోజు 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 440 తగ్గింది.అలాగే వెండి విషయానికి వస్తే, ఒక గ్రాము వెండి ధర (%ూఅశ్రీజవతీ౯ూతీఅఎవ ౯శీఖఎ%) రూ. 99.90 గాను , అలాగే 8 గ్రాముల వెండి ధర రూ. 799.20 గాను, అదేవిధంగా 10 గ్రాముల వెండి ధర రూ. 999 గా ఉంది, ఇక నిన్నటి ధరతో పోల్చితే ఈ రోజు వెండి ధర రూ. 1 తగ్గింది.ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే, ఒక గ్రాము 22 క్యారెట్ల బంగారం ధర (%+శీశ్రీ౯ూతీఅఎవ ౯శీఖఎ%) రూ. 7045 గాను, 8 గ్రాముల బంగారం ధర రూ. 56,360 గా ఉంది. అలాగే 10 గ్రాముల (తులం) బంగారం ధర రూ. 70,450 గా ఉంది, ఇక నిన్నటి ధరలతో పోల్చితే ఈ రోజు 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 400 తగ్గింది.ఈరోజు కూడా భారీగా పతనం అయిన బంగారం, వెండి ధరలు.. ఈరోజు ఏపీ, తెలంగాణలలో తులం బంగారం ధర ఎలా ఉందంటే..తగ్గినట్లే తగ్గి భారీగా పెరిగిన బంగారం ధరలు.. ఈరోజు ఏకంగా రూ. 600 పెరిగిన 22%౯% బంగారం ధర..గుడ్ న్యూస్.. పసిడి పరుగులకు బ్రేక్.. గత 5 రోజులుగా తగ్గుతున్న బంగారం ధరలు..ఇక 24 క్యారెట్ల బంగారం విషయానికి వస్తే, ఒక గ్రాము ధర రూ. 7685 గాను, 8 గ్రాముల ధర రూ. 61,480 గాను, అలాగే 10 గ్రాముల ధర రూ. 76,850 గా ఉంది, ఇక నిన్నటి ధరలతో పోల్చితే ఈ రోజు 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 440 తగ్గింది.అలాగే వెండి విషయానికి వస్తే, ఒక గ్రాము వెండి ధర (%ూఅశ్రీజవతీ౯ూతీఅఎవ ౯శీఖఎ%) రూ. 99.90 గాను , అలాగే 8 గ్రాముల వెండి ధర రూ. 799.20 గాను, అదేవిధంగా 10 గ్రాముల వెండి ధర రూ. 999 గా ఉంది, ఇక నిన్నటి ధరతో పోల్చితే ఈ రోజు వెండి ధర రూ. 1 తగ్గింది.

## భారీ నష్టాల్లో కూడా మంచి లాభాలను
# అందించే ఛాన్స్ ఉన్న 5 బెస్ట్ స్టాక్స్.. వీటిపై ఒక కన్నేయండి..




దేశీయ ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ అయిన ఛాయస్ బ్రోకింగ్ కి చెందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అయిన సుమీత్ బగాడియా, అలాగే మరొక ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ అయిన ఆనంద్ రాతికి చెందిన సీనియర్ టెక్నికల్ అనలిస్ట్ అయిన గణేష్ డోంగ్రే 2 లార్జ్ క్యాప్, అలాగే 2 మిడ్ క్యాప్, అదేవిధంగా 1 స్మాల్ క్యాప్ కేటగిరికి చెందిన మొత్తం 5 స్టాక్స్ కి బై రేటింగ్ తో పాటు టార్గెట్ ప్రైజ్ ను ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ 5 స్టాక్స్ జాబితాలో మొదటిది ఫార్మా సెక్టార్ కి చెందిన ఇన్నోవా క్యాప్ ట్యాబ్ లిమిటెడ్ కాగా, రెండవది బ్యాంకింగ్ సెక్టార్ కి చెందిన ఫెడరల్ బ్యాంకు లిమిటెడ్, మూడవది కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ కి చెందిన బ్లూ స్టార్ లిమిటెడ్, ఇక నాలుగవది బ్యాంకింగ్ సెక్టార్ కి చెందిన స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా, చివరగా ఐదవది పోర్ట్స్ సెక్టార్ కి చెందిన అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్ ఉన్నాయి. ఇక ఈ 5 స్టాక్స్ ఈ రోజు ట్రేడింగ్ లో తమ షేర్ హెూల్డర్స్ కి మంచి ప్రాఫిట్స్ ని అందించే అవకాశం ఉందని ఇద్దరు అనలిస్ట్ లు సూచించారు.




### ఇన్నోవా క్యాప్ ట్యాబ్ లిమిటెడ్ :

స్మాల్ క్యాప్ కేటగిరికి చెందిన ఇన్నోవా క్యాప్ ట్యాబ్ లిమిటెడ్ షేరుకి బై రేటింగ్ తో పాటు రూ. 1010 టార్గెట్ ప్రైజ్ ను ఇస్తున్నట్లు ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ అయిన ఛాయస్ బ్రోకింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుమీత్ బగాడియా తెలిపారు. అలాగే ఈ షేరుకు రూ. 915 స్టాప్ లాస్ ని కూడా సుమీత్ బగాడియా అందించడం జరిగింది. ఇక ఈ కంపెనీ షేరును రూ. 951.55 ధర వద్ద కొనుగోలు చేయాలని కూడా అనలిస్ట్ తెలిపారు. ఈరోజు ట్రేడింగ్ సెషన్ లో ఇన్నోవా క్యాప్ ట్యాబ్ లిమిటెడ్ షేరు ధర 1.5 శాతం నష్టపోయి రూ. 937 వద్ద ట్రేడ్ అవుతుంది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 5350 కోట్లుగా ఉంది.




### ఫెడరల్ బ్యాంకు లిమిటెడ్ :

మిడ్ క్యాప్ కేటగిరికి చెందిన ఫెడరల్ బ్యాంకు లిమిటెడ్ షేరుకి బై రేటింగ్ తో పాటు రూ. 216 టార్గెట్ ప్రైజ్ ను ఇస్తున్నట్లు ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ అయిన ఛాయస్ బ్రోకింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుమీత్ బగాడియా తెలిపారు. అలాగే ఈ షేరుకు రూ. 199 స్టాప్ లాస్ ని కూడా సుమీత్ బగాడియా అందించడం జరిగింది. ఇక ఈ బ్యాంకు షేరుని రూ. 206.77 ధర వద్ద కొనుగోలు చేయాలని కూడా అనలిస్ట్ తెలిపారు. ఈరోజు ట్రేడింగ్ సెషన్ లో ఫెడరల్ బ్యాంకు లిమిటెడ్ షేరు ధర 1 శాతం నష్టపోయి రూ. 205 వద్ద ట్రేడ్ అవుతుంది. ప్రస్తుతం ఈ బ్యాంకు మార్కెట్ క్యాప్ రూ. 50,260 కోట్లుగా ఉంది.




### బ్లూ స్టార్ లిమిటెడ్ :



మిడ్ క్యాప్ కేటగిరికి చెందిన బ్లూ స్టార్ లిమిటెడ్ షేరుకి బై రేటింగ్ తో పాటు రూ. 1850 టార్గెట్ ప్రైజ్ ను ఇస్తున్నట్లు ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ అయిన ఆనంద్ రాతికి చెందిన సీనియర్ టెక్నికల్ అనలిస్ట్ అయిన గణేష్ డోంగ్రే తెలిపారు. అలాగే ఈ షేరుకు రూ. 1760 స్టాప్ లాస్ ని కూడా గణేష్ డోంగ్రే అందించడం జరిగింది. ఇక ఈ కంపెనీ షేరుని రూ. 1790 ధర వద్ద కొనుగోలు చేయాలని కూడా అనలిస్ట్ తెలిపారు. ఈరోజు ట్రేడింగ్ సెషన్ లో బ్లూ స్టార్ లిమిటెడ్ షేరు ధర 0.03 శాతం నష్టపోయి రూ. 1787 వద్ద ట్రేడ్ అవుతుంది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 36,740 కోట్లుగా ఉంది.

### స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా :

లార్జ్ క్యాప్ కేటగిరికి చెందిన స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా షేరుకి బై రేటింగ్ తో పాటు రూ. 870 టార్గెట్ ప్రైజ్ ను ఇస్తున్నట్లు ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ అయిన ఆనంద్ రాతికి చెందిన సీనియర్ టెక్నికల్ అనలిస్ట్ అయిన గణేష్ డోంగ్రే తెలిపారు. అలాగే ఈ షేరుకు రూ. 820 స్టాప్ లాస్ ని కూడా గణేష్ డోంగ్రే అందించడం జరిగింది. ఇక ఈ బ్యాంకు షేరుని రూ. 842 ధర వద్ద కొనుగోలు చేయాలని కూడా అనలిస్ట్ తెలిపారు. ఈరోజు ట్రేడింగ్ సెషన్ లో స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా షేరు ధర 0.10 శాతం లాభాపడి రూ. 844 వద్ద ట్రేడ్ అవుతుంది. ప్రస్తుతం ఈ బ్యాంకు మార్కెట్ క్యాప్ రూ. 7,54,000 కోట్లుగా ఉంది.




### అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్ :

లార్జ్ క్యాప్ కేటగిరికి చెందిన అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్ షేరుకి బై రేటింగ్ తో పాటు రూ. 1410 టార్గెట్ ప్రైజ్ ను ఇస్తున్నట్లు ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ అయిన ఆనంద్ రాతికి చెందిన సీనియర్ టెక్నికల్ అనలిస్ట్ అయిన గణేష్ డోంగ్రే తెలిపారు. అలాగే ఈ షేరుకు రూ. 1325 స్టాప్ లాస్ ని కూడా గణేష్ డోంగ్రే అందించడం జరిగింది. ఇక ఈ కంపెనీ షేరుని రూ. 1350 ధర వద్ద కొనుగోలు చేయాలని కూడా అనలిస్ట్ తెలిపారు. ఈరోజు ట్రేడింగ్ సెషన్ లో అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్ షేరు ధర 0.90 శాతం నష్టపోయి రూ. 1350 వద్ద ట్రేడ్ అవుతుంది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 2,91,000 కోట్లుగా ఉంది.

## ఈ రియల్ ఎస్టేట్ పెన్నీ స్టాక్ లో భారీగా పెట్టుబడులు పెట్టిన
# విదేశీ కంపెనీలు.. మీ వద్ద ఈ స్టాక్ ఉందా?

స్మాల్ క్యాప్ కేటగిరికి చెందిన రియల్ ఎస్టేట్ పెన్నీ స్టాక్ అయిన కేబీసీ గ్లోబల్ లిమిటెడ్ షేర్లు ఈరోజు ట్రేడింగ్ సెషన్ లో ఏకంగా 4 శాతానికి పైగా లాభాపడడం జరిగింది.స్మాల్ క్యాప్ కేటగిరికి చెందిన రియల్ ఎస్టేట్ పెన్నీ స్టాక్ అయిన కేబీసీ గ్లోబల్ లిమిటెడ్ (%ఖదీజ +శ్రీశీఉఎ్రీ ూఱఎఱ్‌వం%), తమ షేర్ హెూల్డర్స్ కి మంచి లాభాలని అందిస్తుంది. ఈరోజు ట్రేడింగ్ సెషన్ లో ఈ కంపెనీ షేరు ధర 4 శాతానికి పైగా లాభాపడడం జరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ త్రైమాసికంలో 5 విదేశీ కంపెనీలు ఈ కంపెనీలో పెద్ద మొత్తంలో వాటాలను కొనుగోలు చేయడం జరిగింది.స్టాక్స్‌లో లాభాలు పొందడం ఎలా?? ఈ కోర్సుతో ఆ రహస్యం తెలుసుకోండిఈ 5 విదేశీ కంపెనీల జాబితాలో బీకాన్ స్టోన్ క్యాపిటల్ వీసీసీ - బీకాన్ స్టోన్, గ్లోబల్ ఫోకస్ ఫండ్, జీల్ గ్లోబల్ ఆపర్చ్యునిటీస్ ఫండ్, %వీ%7 గ్లోబల్ ఫండ్ పీసీసీ - సెల్ డ్యూక్యాప్ ఫండ్, నోవా గ్లోబల్ ఆపర్చ్యునిటీస్ ఫండ్ వీసీసీ - టచ్ స్టోన్ ఉన్నాయి. తాజా హెూల్డింగ్స్ డేటా ప్రకారం ఈ 5 విదేశీ కంపెనీలు సెప్టెంబర్ త్రైమాసికంలో ఈ కంపెనీకి చెందిన షేర్లను కొనుగోలు చేయడం జరిగింది. జూన్ త్రైమాసికంలో ఈ 5 విదేశీ కంపెనీల పేర్లు కేబీసీ గ్లోబల్ కి సంబంధించిన వాటాదారుల జాబితాలో లేవు.కంపెనీ షేర్ హెూల్డింగ్ డేటా ప్రకారం, సెప్టెంబర్ త్రైమాసికంలో బీకాన్ స్టోన్ క్యాపిటల్ వీసీసీ - బీకాన్ స్టోన్ మొత్తం 7,20,01,207 ఈక్విటీ షేర్స్ (అనగా 4.21 శాతం) వాటాను, అలాగే గ్లోబల్ ఫోకస్ ఫండ్ మొత్తం 12,65,64,114 ఈక్విటీ షేర్స్ (అనగా 7.4 శాతం) వాటాను, అదేవిధంగా జీల్ గ్లోబల్ ఆపర్చ్యునిటీస్ ఫండ్ 8.43 శాతం వాటాను, ఇక %వీ%7 గ్లోబల్ ఫండ్ పీసీసీ - సెల్ డ్యూక్యాప్ ఫండ్ కూడా 8.43 శాతం వాటాను, అదే నోవా గ్లోబల్ ఆపర్చ్యునిటీస్ ఫండ్ వీసీసీ - టచ్ స్టోన్ 8.44 శాతం వాటాను కలిగి ఉన్నాయి. మరొకవైపు ఈ కంపెనీలో రిటైల్ ఇన్వెస్టర్ల సంఖ్య కూడా క్వార్టర్ ఆన్ క్వార్టర్ ప్రాతిపదికన 2,06,500 నుంచి 2,27,083 కి పెరగడం విశేషం.షేర్ అవుట్ లుక్ ను ఒకసారి పరిశీలిస్తే, ఈరోజు ట్రేడింగ్ సెషన్ లో కేబీసీ గ్లోబల్ లిమిటెడ్ షేరు ధర ఏకంగా 4.13 శాతం లాభపడి రూ. 2.52 వద్ద ట్రేడ్ అవుతుంది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 2.65 గాను, అలాగే 52 వారాల కనిష్ట ధర రూ. 1.57 గా ఉంది. గత ఒక వారం రోజుల్లో ఈ షేరు ధర సుమారు 6 శాతం లాభాన్ని,



అలాగే గత నెల రోజుల్లో సుమారు 10 శాతం లాభాన్ని, అదే విధంగా గత ఆరు నెలల్లో సుమారు 33 శాతం లాభాన్ని, అదే గత ఏడాది కాలంలో 15 శాతం లాభాన్ని, ఇక గత ఐదు సంవత్సరాలలో 85 శాతం నష్టాన్ని తమ వాటాదారులకు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ సుమారు రూ. 659 కోట్లుగా ఉంది.

## రూ. 440 కోట్ల ఆర్డర్ పొందిన సెమీకండక్టర్ స్టాక్..
# వరుసగా అప్పర్ సర్క్యూట్ తాకి 52 వారాల గరిష్టం వద్ద ట్రేడింగ్..




ఆర్ఆర్ పీ సెమీకండక్టర్ లిమిటెడ్ షేరు ధర వరుసగా రెండో రోజూ 2 శాతం అప్పర్ సర్క్యూట్ ను తాకింది. ప్రస్తుతం రూ. 91.31 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇదే సరికొత్త 52 వారాల గరిష్ట స్థాయి కూడా కావడం గమనార్హం. కంపెనీ మార్కెట్ విలువ దాదాపు రూ. 120 కోట్లుగా ఉంది. ఇన్వెస్టర్లు ఈ స్టాక్ ను కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనబర్చడానికి ముఖ్యమైన కారణముంది.రూ. 440 కోట్ల ఆర్డర్ పొందిన సెమీకండక్టర్ స్టాక్.. వరుసగా అప్పర్ సర్క్యూట్ తాకి 52 వారాల గరిష్టం వద్ద ట్రేడింగ్..స్టాక్స్‌లో లాభాలు పొందడం ఎలా?? ఈ కోర్సుతో ఆ రహస్యం తెలుసుకోండిరూ. 440 కోట్ల ఆర్డర్-440-మహారాష్ట్ర పూణె కు చెందిన టెలికాన్ ఇన్ ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి రూ. 439.90 కోట్లు విలువ చేసే ఆర్డర్ ను పొందినట్లు ఆర్ఆర్ పీ సెమీకండక్టర్ వెల్లడించింది. దీంతో ఈ స్టాక్ ఇన్వెస్టర్ల దృష్టిలో పడింది. భారీ ఆసక్తి కనబర్చడంతో షేరు ధర వరస సెషన్లలో అప్పర్ సర్క్యూట్ వద్ద లాక్ అయింది.


### కొత్త విభాగంలోకి ఎంట్రీ

ఈ కంపెనీ సాధారణంగా డయోడ్స్, ట్రాన్సిస్టర్స్, ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్స్ వంటి సెమీ కండక్టర్ డివైస్ లను తయారు చేస్తుంది. డిజిటల్ చిప్స్ సహ ఇతర ప్రొడక్టులను ఉత్పత్తి చేస్తుంది. అయితే కొత్త సోలార్ పీవీ మాడ్యూల్స్ ను తయారు చేసేందుకు ఆర్డర్ పొందింది. సిలికాన్ క్రిస్టలీన్ పీవీ మాడ్యూల్స్ ను అందించేందుకు టెలికాన్ ఇన్ ఫ్రాటెక్ తో ఒప్పందం కుదుర్చుతుంది. తద్వారా ఈ సెక్టార్ లోకి కూడా ప్రవేశిస్తోంది.

### క్యూ1 ఫలితాలు..

కాగా 2024 జూన్ తో ముగిసిన త్రైమాసికంలో ఆర్ఆర్ పీ సెమీకండక్టర్స్ ఆపరేషన్స్ రెవెన్యూ రూ. 5.11 కోట్లుగా నమోదైంది. లాభం రూ. 1.68 కోట్లుగా ఉంది. అర్నింగ్స్ పర్ షేర్ రూ. 1.19 గా ఉంది. షేరు ధర ప్రస్తుతం రూ. 91.31 వద్ద ట్రేడ్ అవుతోంది. 52 వారాల గరిష్ట స్థాయి కూడా ఇదే. 52 వారాల కనిష్ట స్థాయి రూ. 15 గా ఉంది.గమనిక: ఈ కథనం కేవలం సమాచారం కోసం మాత్రమే. స్టాక్ రికమండేషన్ కాదు. విశ్లేషకుల సొంత అభిప్రాయాలను తెలియజేస్తుంది. స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేసే ముందు నిపుణుల సలహా తీసుకుంటే మంచిది.

## ఏపీలో వర్షాలతో అలర్టయిన ప్రభుత్వం, సహాయ చర్యలపై ఫోకస్





**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్‌లో కురుస్తున్న వర్షాలతో రాష్ట్ర ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. రాష్ట్రంలో తాజా పరిస్థితిపై హెూంశాఖ మంత్రి అనిత ఆరా తీశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. తాగునీరు, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా రాష్ట్రంలో మరో మూడ్రోజుల పాటు భిన్నమైన వాతావరణ పరిస్థితులు కొనసాగుతాయని విపత్తుల నిర్వహణ సంస్థ ఇప్పటికే తెలిపింది. కొన్నిచోట్ల ఎండ, మరికొన్ని చోట్ల పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలు, ఎన్టీఆర్, గుంటూరు, ఏలూరు, కృష్ణా, పల్నాడు, ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా సోమ, మంగళవారాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురవచ్చని తెలిపింది. మరోవైపు రానున్న రెండురోజుల్లో ఉష్ణోగ్రతలు 41.5 నుంచి 43 డిగ్రీల మధ్య నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

## ఆర్టీసీ కార్మికులతో చర్చలకు సిద్ధం..



**హైదరాబాద్, :** తెలంగాణలో ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగించేందుకు కార్మికులు రెడీ అయ్యారు. ఈ నెల 07 నుంచి సమ్మెకు దిగనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ కార్మికులతో చర్చలకు సిద్ధం అని తెలిపారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బస్టాండు పరిసరాలను సందర్శించి, ప్రయాణికులతో ముచ్చటించారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికులతో చర్చలకు సిద్ధం, సీఎం ఆదేశాల మేరకు 5, 6 తేదీల్లో కార్మికులు ఎప్పుడు వచ్చినా సమస్యలపై చర్చిస్తామని అన్నారు. ఆర్టీసీ సంస్థ కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం కోసం ప్రజా పాలన ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. 10 సంవత్సరాలుగా ఆర్టీసీ నిర్వీర్యం అయిపోయింది. ఇప్పుడిప్పుడే లాభాల బాటలో నడుస్తుంది. కార్మికులు కూడా సహకరించాలి అని కోరారు. సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం అనే మూడు ముఖ్య ఉద్దేశాల మీద సంస్థ నడుస్తోంది. రాష్ట్రంలో ఉన్న ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, ఆర్టీసీ ఇప్పుడే ముందుకు వెళ్తున్న తరుణంలో మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు ఇబ్బందికర పరిస్థితులు తేవద్దని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

## ఆపరేషన్ కగార్ ఆగదు.
## మావోయిస్టులు ఆయుధాలు వీడాల్సిందే.. లొంగిపోవాల్సిందే



**హైదరాబాద్, :** కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆపరేషన్ కగార్ పై హాట్ కామెంట్స్ చేశారు. ఆపరేషన్ కగార్ ఆగదు మావోయిస్టులు ఆయుధాలు వీడాల్సిందే లొంగిపోవాల్సిందేనని తేల్చిచెప్పారు. ఈ సందర్భంగా బండి మాట్లాడుతూ.. మావోలతో చర్చలు జరిపే ప్రసక్తే లేదు.. నక్సల్స్ హింసలో ఎందరో లీడర్లు చనిపోయారు పోలీసులు చనిపోయారు అప్పుడు చర్చల గురించి.. మావోయిస్టులకు మద్దతుగా కేసీఆర్, రేవంత్ ఎందుకు మాట్లాడలేదు.. మావోయిస్టు పార్టీ నిషేధ సంస్థ వారితో చర్చలు ఉండవు. పాకిస్తాన్ పౌరులను గుర్తించి వెనక్కి పంపే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే వారు కేంద్రంతో సహకరించాలి.. తెలంగాణలో కాంగ్రెస్ చేసిన కులగణనకి కేంద్ర చేసే గణన కి చాలా తేడా ఉంటది.. ఆరు గ్యారంటీలను అమలు చేయలేక పోయింది రేవంత్ సర్కార్.. తుపాకీ చేతపట్టి అమాయకులను పొట్టనపెట్టుకున్నోళ్లతో చర్చలు ఉండవ్.. మావోయిస్టులను నిషేధించిందే కాంగ్రెస్.. కాంగ్రెస్, బీజేపీ, టీడీపీసహా ఎంతో మంది నాయకులను మందుపాతరలు పెట్టి చంపినోళ్లు నక్సల్స్.. అమాయక గిరిజనులను ఇన్ ఫార్మర్ల నెపంతో అన్యాయంగా కాల్చి చంపి ఎన్నో కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చినవాళ్లు మావోయిస్టులు. తుపాకీ వీడనంత వరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదు.. కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం.. కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరం.. కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ కులగణనకు పొంతనే ఉండదు.. కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది.. బీసీల జనాభాను తగ్గించి చూపారు.. కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదు.. 6 గ్యారంటీల అమలులో వైఫల్యాన్ని పక్కదోవ పట్టించేందుకే కాంగ్రెస్ డ్రామాలాడుతోంది.. పాస్ పోర్టు లేని విదేశీయులను గుర్తించి పంపిస్తున్నాం.. రోహింగ్యాలపై కాంగ్రెస్ వైఖరి ఏమిటో చెప్పాలి. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదు.. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చినా చర్యలెందుకు తీసుకోవడం లేదు.. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే.. ఆ రెండు పార్టీలు సిగ్గు లేకుండా మావోయిస్టులతో చర్చలు జరపాలని పోటీలు పడుతున్నారు.. నక్సల్స్ తో మాటల్లేవు మాట్లాడుకోవడాల్లేవ్ అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## స్టూడెంట్ల జీవితాలతో కాంగ్రెస్ చెలగాటం.. హరీష్ రావు ఫైర్..



**హైదరాబాద్, :** ఫీజు రీయంబర్స్ మెంట్ ఇవ్వకుండా స్టూడెంట్ల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్ అయ్యారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు. డిగ్రీ స్టూడెంట్లకు ఇంకా ఫీజు రీయంబర్స్ మెంట్ ఇవ్వకుండా కాంగ్రెస్ నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. బడా కాంట్రాక్టర్లకు వేలకోట్లు దోచిపెట్టారని.. కానీ స్టూడెంట్లకు మాత్రం ఫీజు రీయంబర్స్ మెంట్ ఎందుకు ఇవ్వట్లేదని ప్రశ్నించారు. డిగ్రీ స్టూడెంట్లకు రూ.800 కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ ఇవ్వకుండా 6 లక్షల మంది స్టూడెంట్ల జీవితాలను అగమ్య గోచరంగా మార్చేసిందన్నారు. 'డిగ్రీ ఎగ్జామ్స్ టైమ్ కు నిర్వహించకపోవడంతో.. ఫైనల్ ఇయర్ స్టూడెంట్స్ లా సెట్, పీజీసెట్, ఇతర సెట్ ఎగ్జామ్స్ రాయలేకపోతున్నారు. ఏప్రిల్ లోనే ఎగ్జామ్స్ నిర్వహించాల్సి ఉన్నా.. ఇప్పటి వరకు నిర్వహించకుండా నిర్లక్ష్యం చేస్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీల స్టూడెంట్లు, యాజమాన్యాలు తీవ్రమైన నిరసన తెలుపుతున్నా ఎందుకు ప్రభుత్వం స్పందించట్లేదు. బీఆర్ ఎస్ హయాంలో ఎన్ని ఇబ్బందులు ఉన్నా రీయంబర్స్ మెంట్ ఆపలేదు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోనే స్టూడెంట్లను ఇబ్బందుల్లో పడేసింది. డిగ్రీ అడ్మిషన్లు నిలిపేసి కాలేజీలకు తాళం వేసే పరిస్థితి తీసుకొచ్చింది. 17 నెలల్లో 17 పైసలు కూడా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతోంది. ఇప్పటి వరకు విద్యాశాఖ మంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి ఉన్నా.. స్టూడెంట్ల జీవితాలకు అతీగతీ లేకుండా పోతోంది. మొన్న అసెంబ్లీలో ఫీజు రీయంబర్స్ మెంట్లు త్వరలోనే ఇస్తామని రేవంత్ ప్రకటించినా.. ఇప్పటికీ అమలు కావట్లేదు. పాలన చేతకాక విద్యార్థులతో ఆడుకుంటే ఊరుకునేది లేదు' అంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు హరీష్ రావు.

# కులగణన: ఆవశ్యకత, సవాళ్లు




భారత దేశంలో కులగణన ఎప్పుడూ ఒక వేడి చర్చనీయాంశంగానే కొనసాగుతోంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత దేశంలో అన్ని కులాల సమగ్ర గణన జరగలేదు. 1951 నుండి 2011 వరకు జరిగిన జనాభా లెక్కలలో కేవలం షెడ్యూల్డ్ కులాలు, తెగల గణాంకాలను మాత్రమే సేకరించి ప్రచురించారు. ఇతర కులాల సమగ్ర గణన ఇప్పటి వరకు జరగలేదు. అయితే 2011లో సామాజిక, -ఆర్థిక కులగణన జరిగింది కానీ దాని ఫలితాలు ఇంకా అధికారికంగా విడుదల కాలేదు. ఇప్పుడు 2025లో జరగబోయే జనాభా లెక్కల్లో కులగణన ఉంటుందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం ఈ అంశానికి మళ్లీ ప్రాధాన్యం సంతరించుకుంది. కులగణన ప్రాముఖ్యతను ఎవరూ కాదనలేరు. ఇది ముఖ్యంగా సామాజిక న్యాయం, సమానత్వం సాధించే దిశలో ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతుంది. ప్రస్తుతం విద్య, ఉద్యోగ రంగాల్లో అమలవుతున్న రిజర్వేషన్ల విధానం పాత జనాభా అంచనాలపై ఆధారపడి ఉంది. కులగణన ద్వారా ప్రతి కులం ఖచ్చితమైన జనాభా సంఖ్య తెలుస్తుంది. ఈ సమాచారం ఆధారంగా రిజర్వేషన్ల విధానాన్ని మరింత సమర్థవంతంగా, న్యాయంగా పునఃపరిశీలించే అవకాశం ఉంటుంది. ఏయే కులాలకు ఎంత ప్రాతినిధ్యం అవసరమో గుర్తించి ప్రస్తుతం సమాజంలో నెలకొన్న అసమానతలను తగ్గించవచ్చు. అంతేకాకుండా కులగణన వివిధ కులాల సామాజిక, ఆర్థిక, విద్యా స్థితిగతులపై సమగ్రమైన సమాచారాన్ని అందిస్తుంది. ఈ డేటా ఆధారంగా ప్రభుత్వం ప్రతి కులం ప్రత్యేక అవసరాలను గుర్తించి వారికి లక్షిత అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు రూపొందించవచ్చు. విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి కీలక రంగాల్లో ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన కులాలను గుర్తించడం సులభమవుతుంది. ఇది వెనుకబడిన వర్గాల అభివృద్ధికి మరింత దోహదపడుతుంది. కులగణన వెనుకబడిన కులాల వాస్తవ పరిస్థితిని సమాజానికి తెలియజేస్తుంది. ఇది సమాజంలో వారి స్థానాన్ని మెరుగుపరచడానికి, వారు ఎదుర్కొంటున్న వివక్షను రూపుమాపడానికి, వారి సాధికారతను పెంపొందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి ఒక బలమైన పునాదిని అందిస్తుంది. చారిత్రక అన్యాయాలను సరిదిద్దడానికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా పరిగణించవచ్చు. వనరుల కేటాయింపులో కూడా కులగణన కీలకపాత్ర పోషిస్తుంది. వివిధ కులాల జనాభా నిష్పత్తి, వారి అవసరాలపై ఖచ్చితమైన సమాచారం ఉంటే ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి రంగాలకు నిధులను మరింత సమర్థవంతంగా కేటాయించగలదు. ఇది ప్రాంతీయంగా కులాల వారీగా ఉన్న అభివృద్ధి అంతరాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కులగణన డేటా సామాజిక శాస్త్రవేత్తలు, ఆర్థికవేత్తలు, ఇతర పరిశోధకులకు కుల వ్యవస్థ డైనమిక్స్‌ను అధ్యయనం చేయడానికి, వివక్ష మూలాలను గుర్తించడానికి సమర్థవంతమైన పరిష్కారాలను సూచించడానికి, ఒక విలువైన వనరుగా ఉపయోగపడుతుంది. ఇది విధాన రూపకర్తలకు ఆధారిత నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడుతుంది. భారత దేశం విశాల జనాభా, భౌగోళిక వైవిధ్యం కారణంగా సమగ్రమైన కులగణన నిర్వహించడం ఒక పెద్ద సవాలు. దేశంలో వేల సంఖ్యలో కులాలు, ఉపకులాలు ఉన్నాయి. వాటిని ఖచ్చితంగా వర్గీకరించడం ఒక పెద్ద సమస్య. ఒకే పేరుతో వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు సామాజిక స్థానాలు కలిగిన కులాలు ఉండవచ్చు. దీనికి స్పష్టమైన, ప్రామాణికమైన వర్గీకరణ మార్గదర్శకాలను అభివృద్ధి చేయడం అవసరం. భాషా, ప్రాంతీయ వైవిధ్యాలను పరిగణనలోకి తీసుకోవాలి. అవసరమైతే సాంకేతికతను ఉపయోగించి డేటాను విశ్లేషించాలి, నిపుణుల సలహాలు తీసుకోవాలి. కాలక్రమేణా వ్యక్తులు, సమూహాలు తమ కుల గుర్తింపును మార్చుకునే అవకాశం ఉంది. రిజర్వేషన్ల కోసం లేదా సామాజిక ఉన్నతి కోసం ఇలా జరగవచ్చు. ఈ సమస్యను అధిగమించడానికి ప్రజల నుండి నేరుగా వారి కుల వివరాలను అడగడం, స్వీయ గుర్తింపును ప్రామాణికంగా తీసుకోవడం ఉత్తమం. డేటా సేకరణలో పక్షపాతం కూడా ఒక ముఖ్యమైన సవాలు. గణన సిబ్బంది వారి వ్యక్తిగత నమ్మకాలు లేదా అంచనాల ఆధారంగా తప్పుగా డేటా నమోదు చేసే అవకాశం ఉంది. దీనిని నివారించడానికి సిబ్బందికి కులం సున్నితత్వాన్ని ఖచ్చితమైన డేటా సేకరణ ప్రాముఖ్యతను తెలియజేస్తూ సమగ్రమైన శిక్షణ ఇవ్వాలి. పర్యవేక్షణ యంత్రాంగాన్ని బలోపేతం చేయాలి, యాదృచ్ఛిక తనిఖీలు నిర్వహించాలి. కులగణన రాజకీయంగా సున్నితమైన అంశం కాబట్టి తప్పుడు సమా చారం ఇవ్వడానికి లేదా డేటాను తారుమారు చేయడానికి ఒత్తిడులు ఉండవచ్చు. డేటా సేకరణ ప్రక్రియను పారదర్శకంగా ఉంచడం, డేటా భద్రత గోప్యతను నిర్ధారించడం చాలా ముఖ్యం. రాజకీయ జోక్యాన్ని నివారించడానికి స్వతంత్ర సంస్థల పర్యవేక్షణను ఏర్పాటు చేయాలి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. దీనిని అధిగమించడానికి ఆధునిక సాంకేతికతను ఉపయోగించడం, దశలవారీగా గణన నిర్వహించడం, వనరులను తెలివిగా కేటాయించడం అవసరం. ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం కూడా ముఖ్యమైనది. కులగణన ఉద్దేశం, దాని సంభావ్య ఉపయోగాల గురించి ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడం వల్ల వారు తప్పుడు సమాచారం ఇవ్వవచ్చు లేదా సహకరించకపోవచ్చు. దీనిని అధిగమించడానికి విస్తృతమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి. ప్రజల సందేహాలను నివృత్తి చేయాలి. మీడియా ప్రజా నాయకుల సహకారం తీసుకోవడం కూడా ఉపయోగపడుతుంది. చివరగా సేకరించిన కులాల డేటా గోప్యత, భద్రతను నిర్ధారించడం చాలా ముఖ్యం. డేటా లీక్ కావడం లేదా దుర్వినియోగం కావడం జరిగితే తీవ్రమైన పరిణామాలు ఉండవచ్చు. డేటా నిల్వ, నిర్వహణ కోసం కఠినమైన భద్రతా ప్రోటోకాల్‌లను అనుసరించాలి అధునాతన సాంకేతికతలను ఉపయోగించాలి. కులగణన సఫలం కావాలంటే అనేక జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. స్పష్టమైన లక్ష్యాలు, పరిధిని నిర్దేశించడం, సమగ్రమైన ప్రణాళిక వ్యూహం రూపొందించడం, ఖచ్చితమైన వర్గీకరణ వ్యవస్థను అభివృద్ధి చేయడం, సమర్థవంతమైన శిక్షణ ఇవ్వడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం, పారదర్శకత పాటించడం, డేటా గోప్యతను నిర్ధారించడం, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, రాజకీయ జోక్యాన్ని నివారించడం, నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం, క్రమానుగత పర్యవేక్షణ చేయడం వంటి చర్యలు తీసుకోవాలి. ఈ జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కులగణన మరింత విజయవంతం కాగలదు. సామాజిక న్యాయం సమానత్వం సాధనలో ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

# ఖనిజ ఒప్పందం ఎవరికి లాభం?



ఉక్రెయిన్‌లోని అపారమైన, అరుదైన ఖనిజ సంపదను చేజిక్కించుకోవాలనుకున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎట్టకేలకు పైచేయి సాధించారు. అపురూప ఖనిజాలపై చైనా ప్రాభవానికి బ్రేకు వేయాలని ట్రంప్ పట్టుదలగా ఉన్నారు. అత్యంత ఆధునిక సాంకేతిక, రక్షణ రంగాలకు అవసరమయ్యే కీలకమైన, అపురూప ఖనిజాల్లో ప్రపంచం మొత్తం మీద 90% వరకు చైనాయే ఉత్పత్తి చేస్తోంది. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ ఖనిజ ఒప్పందంపై గత కొంతకాలంగా ట్రంప్ పట్టుదలగా ఉండడం గమనార్హం. ఖనిజ తవ్వకాలకు ఒప్పందం కుదిరితేనే రష్యా ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని నివారించడానికి, శాంతిని నెలకొల్పడానికి ప్రయత్నిస్తానని పట్టుబట్టి తన పంతం నెగ్గించుకున్నారు. ఇక ఏం చేయాలో దిక్కుతోచక ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తలవంచక తప్పలేదు. అయితే ఈ ఒప్పందం వల్ల రష్యా యుద్ధం ఆగిపోతుందా? ఖనిజాల తవ్వకాల నుంచి వచ్చిన నిధులు ఉక్రెయిన్ పునరాభివృద్ధికి ఉపయోగపడతాయా? ఆ మేరకు అమెరికా ప్రభుత్వం సహకరిస్తుందా? అన్న ప్రశ్నలకు ఇంకా సరైన సమాధానాలు లభించడం లేదు. ఈ ఒప్పందానికి సంబంధించిన పూర్తి వివరాలను ఇరుదేశాలు ప్రస్తుతం గోప్యంగానే ఉంచాయి. ఈ కొత్త ఒప్పందాన్ని 'యుఎస్ ఉక్రెయిన్ రీఇన్వెస్ట్‌మెంట్ ఫండ్' అని వ్యవహరిస్తున్నారు. ఖనిజ తవ్వకాలకు ఉక్రెయిన్ వీలు కల్పించినందున దానికి ప్రతిఫలంగా ఉక్రెయిన్ 'సంయుక్త పునర్నిర్మాణ పెట్టుబడి నిధిని ఏర్పాటు చేస్తున్నారు. ఈ నిధికి ఉక్రెయిన్ అమెరికా చెరిసగం నిధులు సమకూర్చవలసి ఉంటుంది. ఈ ఒప్పందంలో ఏడు ముఖ్యమైన అంశాలు ఇమిడి ఉన్నాయి. ఖనిజ వనరుల కోసం ఉమ్మడిగా అన్వేషణ చేయడం, ఉక్రెయిన్ అభివృద్ధికి పెట్టుబడులు ముమ్మరంగా ప్రవహింప చేయడం, ఉక్రెయిన్‌లో శాంతిని నెలకొల్పడం, పాత అప్పుల గురించి అడగకపోవడం, రష్యా పట్ల ముఖ్యంగా పుతిన్ పట్ల అమెరికా కఠిన వైఖరిని అవలంబించడం, ఖనిజ వనరుల లబ్ధి అమెరికా పొందినా కానీ యాజమాన్యం మాత్రం ఉక్రెయిన్ కిందే ఉండాలనడం, యూరోపియన్ యూనియన్‌లో చేరాలన్న ఉక్రెయిన్ చిరకాల స్వప్నానికి ఆటంకం కలగకుండా చూడడం అనే సంక్లిష్ట అంశాలు ఉన్నాయి. మరి వీటిలో ఏయే అంశాలకు అమెరికా సహకరిస్తుందో లేక తిరస్కరిస్తుందో చూడాలి.ముఖ్యంగా రష్యా అధ్యక్షుడు పుతిన్ పట్ల కఠిన వైఖరి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అవలంబించ గలుగుతారా? అన్నది మీమాంసే. ఉక్రెయిన్‌కు 350 బిలియన్ డాలర్లు ఇచ్చామని, ఆ సొమ్ము తిరిగి ఇవ్వాలని ట్రంప్ గతంలో డిమాండ్ చేశారు. కొత్త ఒప్పందం ప్రకారం ఆ డబ్బును తిరిగి ఉక్రెయిన్ ఇవ్వాలిన అవసరం లేనట్టు స్పష్టమవుతోంది. ఇప్పుడు ఉక్రెయిన్‌కు తాము ఇప్పటిదాకా ఇచ్చిన దాని కన్నా అధికంగా తిరిగి పొందబోతున్నామని ట్రంప్ చెప్పడం గమనార్హం. ఈ ఒప్పందం వల్ల ఉక్రెయిన్‌కు రష్యా నుంచి కానీ మరే దేశం నుంచి యుద్ధాలు తలెత్తకుండా అమెరికా నుంచి పూర్తి భద్రత లభిస్తుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఎంతో ఆశిస్తున్నారు. కానీ ఇప్పుడు కుదిరిన ఒప్పందంలో భద్రతపై గ్యారంటీ మాత్రం ప్రస్తావించలేదు. మరి భద్రతపై గ్యారంటీ లేని ఈ ఒప్పందాన్ని ఉక్రెయిన్ పార్లమెంట్ ఆమోదిస్తుందా? అన్న అనుమానం కలుగుతోంది. వాస్తవానికి యుద్ధంలో ఉక్రెయిన్‌కు ఎన్నో చిక్కులు వచ్చి పడుతున్నాయి. ట్రంప్ వచ్చిన తరువాత ఏమాత్రం భరోసా లభించడంలేదు. ఈ పరిస్థితుల్లో అమెరికా మద్దతు లేకుంటే సైనికులకు ప్రమాదం తప్పదు. గట్టి భద్రత ఉక్రెయిన్‌కు కల్పిస్తామన్న గ్యారంటీకి ట్రంప్ ఇష్టపడడం లేదు. పరిమిత ప్రయోజనాలతో ఉక్రెయిన్ చివరకు ఈ ఒప్పందానికి ఒప్పుకోక తప్పలేదు. ప్రపంచం మొత్తం మీద ఉండే ఖనిజాల్లో 5% ఉక్రెయిన్‌లోనే ఉండగా, ఉక్రెయిన్ ఖనిజ లోహాల నిల్వల్లో 40% ప్రస్తుతం రష్యా నియంత్రణలోనే ఉన్నాయి. ఇవన్నీ వినియోగం కాలేదు. ప్రపంచం మొత్తం మీద ఉండే గ్రానైట్‌లో 20% ఉక్రెయిన్‌లోనే ఉంది. అలాగే ప్రపంచం మొత్తం మీద మాంగనీస్ ఉత్పత్తుల్లో ఎనిమిదో స్థానం, టిటానియం ఉత్పత్తిలో 11వ స్థానంలో ఉక్రెయిన్ ఉంది. అరుదైన ఖనిజాలు ఆరు క్షేత్రాల్లో ఉన్నాయని, నోవో పోల్టావ్ స్కే వద్ద గనుల అభివృద్ధికి 300 మిలియన్ డాలర్లు అవసరమవుతాయని జెలెన్‌స్కీ గతంలో వెల్లడించారు. కీలకమైన ఖనిజాలు వంద కన్నా ఎక్కువ నిల్వలు ఉన్నాయని, టిటానియమ్, లిథియమ్‌తోపాటు 19 మిలియన్ టన్నుల గ్రాఫైట్ నిల్వలు ఉన్నాయని ఉక్రెయిన్ చెబుతోంది. అయితే 350 బిలియన్ డాలర్ల విలువైన గనులు రష్యా ఆక్రమిత ఉక్రెయిన్ భూభాగాల్లోనే ఉన్నాయని అంటోంది. కొన్ని సహజ వనరుల సమాచారం ప్రభుత్వ రహస్యంగా ఉంచడం సోవియెట్ తరం నాటి విధానంగా ఉంటోంది. గత ఏడాది సహజ వనరుల నుంచి 1.1 బిలియన్ డాలర్లనే రాయల్టీగా ఉక్రెయిన్ ప్రభుత్వం పొందగలిగింది. రష్యా ఆక్రమిత ఉక్రెయిన్ భూభాగాల్లో ఖనిజాల తవ్వకం చేపట్టాలంటే ముందు ఆయా భూభాగాల పొరల్లో నిక్షిప్తమై ఉన్న మందుపాతరలను చాకచక్యంగా నిర్మూలించవలసి ఉంటుంది. ఈ మేరకు ఖనిజాల అన్వేషణ, సర్వే వంటి వాటికి చాలా వ్యయప్రయాసలు భరించక తప్పదు. అంతమొత్తం ఖర్చు చేయడానికి, రిస్కు తీసుకోవడానికి అమెరికా ఎంతవరకు సిద్ధమవుతుందో తెలీదు. ఇదిలా ఉండగా రష్యా యుద్ధం మరోవంక సుదీర్ఘకాలం కొనసాగుతుంటే ఉక్రెయిన్ గనుల తవ్వకం చేపట్టడం సంక్లిష్టమవుతుంది. ఉక్రెయిన్ పట్టణాలు, నగరాలు, ముఖ్యంగా ముందు వరుసలో ఉన్న ప్రాంతాలు విధ్వంసంలో ఉన్నాయి. వాణిజ్య కార్యకలాపాలు అమెరికా ప్రారంభించే ముందు ఉక్రెయిన్ మౌలిక సౌకర్యాలు చెప్పుకోతగినంతగా పునరుద్ధరణ కావలసి ఉంది.

# ఎట్టకేలకు... కేంద్ర కుల గణన నిర్ణయం




జనాభా లెక్కల సేకరణలో కులగణననూ చేపట్టాలని కేంద్ర మంత్రివర్గం బుధవారం నిర్ణయం తీసుకుంది. అసలు చేయకుండా ఉండడం కంటె ఆలస్యంగానైనా చేయడం మంచిది (లేట్ ఈజ్ బెటర్ దేన్ నెవర్) అన్న సామెత ఇందుకు సరిగ్గా సరిపోతుంది. ఎన్నో ఏళ్లుగా ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నా ఎప్పటికప్పుడు ఏవేవో సాకులు చెప్పి దాన్ని తోసిపుచ్చుతూ వచ్చిన కేంద్ర పాలకులు ఇప్పటికి దేశవ్యాప్త కులగణనకు ఆమోదం తెలిపారు. సాధారణ జనగణనలో సేకరిస్తున్న షెడ్యూల్డు కులాలు, తరగతుల వారివి తప్ప ఇతర వెనుకబడిన తరగతులవారి వివరాలు ఆ విధంగా రావడంలేదు. వారికి సంబంధిచిన వాస్తవ సమాచారం అధీకృతంగా రావడం అవసరం. కులానికి, విద్యా సామాజికార్థిక అభివృద్ధికీ గల సంబంధాన్ని తెలుసుకోవడానికి కులగణన దోహదపడుతుంది. దేశ ప్రజలందరికీ సంబంధిచిన వివరాలన్నీ ఉంటేనే విధాన రూపకర్తలు అభివృద్ధికి తగిన ప్రణాళికలు, పథకాలు రూపొందించడం సాధ్యమవుతుంది. అంతేగాక ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రభావం వివిధ తరగతులపై ఎలా వుందన్నదీ విదితపడుతుంది. కాబట్టి శాస్త్రీయమైన రీతిలో ఎస్సీ ఎస్టీలతో సహా ఒబిసిల వివరాలతో దేశవ్యాప్త జన గణన నిర్వహించడం ఎంతో అవసరం. ఇప్పటికే బీహార్, కర్ణాటక, తెలంగాణ వంటి కొన్ని రాష్ట్రాలు కులగణన చేపట్టాయి. ఆ వివరాలకున్న చట్టబద్ధతపై సందేహాలున్నా ఆయా రాష్ట్రాల్లో సంబంధిత కులాలకు చెందిన ప్రజల స్థితిగతులు తెలుసుకోవడానికవి దోహదపడ్డాయన్నది నిర్వివాదాంశం. దేశవ్యాప్తంగా కుల గణనకు కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం తమ విజయమేనని ప్రతిపక్షాలు ప్రకటనలు చేశాయి. కేంద్రాన్ని కులగణనకు తలొగ్గేలా చేయడంలో ఒకవిధంగా అవి సఫలీకృతమయ్యాయని భావించవచ్చు. తొలుత బీహార్‌లో కుల గణన జరగడానికి, ఇప్పుడు దేశవ్యాప్త కులగణనకు కేంద్రం ఒప్పుకోవడానికి ప్రతిపక్షాల ఆందోళనలు, విస్తృత ప్రజాభిప్రాయమూ పని చేశాయనిపిస్తోంది. కొన్ని రాష్ట్రాలు కులగణను రాజకీయ సాధనంగా వాడుకున్నాయని, కుల గణన నిర్ణయం కేంద్ర ప్రభుత్వం సమాజం, దేశ విలువలు, ప్రయోజనాలకు కట్టుబడి ఉందని నిరూపిస్తుందనీ మంత్రి అశ్వనీ వైష్ణవ్ చెప్పిన మాటలు వాస్తవ విరుద్ధంగా ఉన్నాయి. గడచిన లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ఈ విషయం ఎవరు ప్రస్తావించినా ప్రతిపక్షాలు దేశంలో కులచిచ్చు పెడుతున్నాయని మోడీ-షా ద్వయం మొదలుకొని బిజెపి ఛోటా నాయకుల వరకూ ఎదురుదాడి చేసిన సంగతి ప్రజలకెరుకే! ఇన్నాళ్లూ తిరస్కరిస్తూ వస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఏ జ్ఞానోదయం కలిగి ఈ హఠాత్ నిర్ణయం తీసుకుందో అమాత్యవర్యులు సెలవివ్వలేదు. త్వరలో జరగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ఇందుకు ఒక ప్రధాన కారణమని ఇప్పటికే చాలా కథనాలు వచ్చాయి. అంతేగాక పహల్గాం ఉగ్ర దాడి అనంతర పరిస్థితుల నేపథ్యం కూడా విస్మరించరానిదని ఇంకొన్ని విశ్లేషణలు వచ్చాయి. దేశంలో జనగణన 2021లో జరగవలసి వుంది. ఆ ప్రక్రియ 2020లోనే ప్రారంభం కావలసి వుండగా కోవిడ్ అనంతరం చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కోవిడ్ పోయి నాలుగేళ్లయినా జనగణన ఊసే లేకపోవడం కేంద్రం చిత్తశుద్ధి లేమికి నిదర్శనం. వాస్తవానికి వలస పాలనాకాలం నుండి దేశంలో ప్రతి పదేళ్లకోసారి జనగణన జరుగుతోంది. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో సైతం 1941 జనగణన కొన్ని పరిమితులతో నిర్వహించారు. స్వతంత్ర భారత దేశంలో ప్రతి దశాబ్దానికీ జనగణన సాగింది. నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వమే ఇలా వాయిదా వేస్తూ రావడం విచారకరం. గడచిన పదేళ్ల కాలంలో వివిధ గణాంకాలు, సర్వేల విషయంలో ఈ ప్రభుత్వ తీరు వేరుగా ఉంది. ఆయా గణాంక సేకరణలో ప్రాతిపదికల మార్పు గానీ వివిధ సర్వేల ఫలితాలను తొక్కిపట్టడం లేదా వక్రీకరించడం ఒక విధానంలానే సాగుతోంది. దాని కొనసాగింపుగానే 2021 జనగణన కూడా జాప్యం జరుగుతోందన్నది జనవాక్యం. ఇప్పుడు కులగణన చేయాలన్న నిర్ణయం వెలువడింది కనుక ఆలస్యం చేయకుండా దేశవ్యాప్త జనగణన చేపట్టడం అవశ్యం!

